కర్నూలు । నంద్యాల
వార్త
14 ఏప్రిల్ 2025 ఆదివారం పేజీలు 4

## బీటీ నాయుడుకి బ్రహ్మరథం పట్టిన.. కర్నూలు ప్రజలు

**- రెండోసారి ఎమ్మెల్సీగా ఎన్నికైనందున ఉమ్మడి కర్నూలు జిల్లా తరుపున ఆత్మీయ సన్మానం**

**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని జిల్లా పరిషత్ హాల్ నందు రెండోసారి ఎమ్మెల్సీగా ఎన్నికైన బీటీ నాయుడికి ఉమ్మడి కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ తరుపున ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి భారీ సంఖ్యలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని బీటీ నాయుడుకు బ్రహ్మరథం కట్టారు. ఈసందర్భంగా బీటీ నాయుడు మాట్లాడుతూ రెండోసారి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడకు, యువకులు మంత్రి నారా లోకేష్ బాబుకు కృతజ్ఞతలు తెలుపుతూ తనపై అభిమానంతో కార్యక్రమానికి విచ్చేసిన సోదర సోదరిమణులకు పార్టీ శ్రేణులకు శిరసాభివందనం చేస్తు ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజలు తనపై చూపించిన వెలకట్టలేని ప్రమాభిమానానికి జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. కార్యక్రమానికి పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, కర్నూలు జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, ఎంపీ బస్తిపాటి నాగరాజు, మాజీ మంత్రి కెఈ ప్రభాకర్, ఎమ్మెల్యేలు కెఈ శ్యాంబాబు, పార్థసారథి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ళ బుజ్జమ్మ, కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, గౌరు వెంకటరెడ్డి, ఇంచార్జీలు మీనాక్షినాయుడు, రాఘవేంద్రారెడ్డి, వీరభద్ర గౌడ్, అకేపోగు ప్రభాకర్, వైకుంఠం జ్యోతి, కెవి సుబ్బారెడ్డి, నాగేశ్వర్‌రావు యాదవ్, గుడిసె కృష్ణమ్మ, గట్టు తిమ్మప్ప, తుగ్గలి నాగేంద్ర, కమ్మూరు నాగరాజు, ఉమ్మడి జిల్లాకు చెందిన ముఖ్య నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## రమణీయం.. రంగనాథుని రథోత్సవం..!



**తర్తూరు(జూపాడుబంగ్లా), ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** రాయలసీమ జిల్లాల్లోనే అత్యంత ప్రఖ్యాతి గడించిన శ్రీ తర్తూరు రంగనాథస్వామి రథోత్సవం ఆదివారం సాయంత్రం భక్తజన సందోహం మధ్య అత్యంత రమణీయంగా సాగింది. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు.. భక్తజన కోటికి ఆరాధ్యుడైన రంగనాధుడు గ్రామపుర వీధుల్లో ఊరేగాడు. కనుల పండువగా సాగిన ఈ రథోత్సవాన్ని వేలాది మంది భక్తులు తిలకించి తన్మయత్వం పొందారు. తర్తూరు రంగనాథ స్వామి ఆలయంలో ప్రతి యేటా జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరిగిన రథోత్సవాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచే గాక, పొరుగు జిల్లాల నుంచి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. మండలంలోని చుట్టుపక్కల గ్రామాల రైతులు ఉదయమే బక్షాల బండ్లతో తర్తూరుకు చేరుకుని వాటిని రథంపైకి చల్లి మొక్కు తీర్చుకున్నారు. స్వామివారికి అభిషేకం, కుంకుమార్చన, మహా మంగళహారతి, తీర్థప్రసాదాలు ముగిసిన అనంతరం రంగనాథున్ని గర్భగుడి నుండి మోసుకుని వచ్చి పల్లకిలో కూర్చుండబెట్టారు. గ్రామ పురవీధుల్లో ఊరేగించి రథశాల వద్దకు తీసుకువచ్చారు. అక్కడ ప్రత్యేకంగా పూలతో అలంకరించిన రథంపై స్వామివారిని ఆసీనులు గావించారు. రథానికి బలిహారహోమం చేసి సాష్టాంగనమస్కార కార్యక్రమాల అనంతరం రథోత్సవ కార్యక్రమాన్ని ఎంఎల్ఏ గిత్త జయసూర్య, టిడిపి నియోజక వర్గం ఇన్‌చార్జ్ మాండ్రశివానంద రెడ్డి, యువనాయకులు గౌరు జనార్ధన్‌రెడ్డిలు ప్రారంభించారు. రథశాల నుంచి కాకిలేరు వాగు బ్రిడ్జి వరకు రథయాత్ర కొనసాగింది. మళ్లీ అక్కడి నుంచి రథాన్ని యదాస్థానానికి చేర్చారు. శ్రీదేవి, భూదేవి సమేతుడైన రంగనాథ స్వామిని వేదమంత్రోత్సరణల మధ్య రథంపై ఊరేగించే ఘటాన్ని వైభవంగా నిర్వహించారు. జాతర సందర్భంగా పలు దుకాణాలు వెలిశాయి. భక్తులు పెద్ద ఎత్తున కొనుగోలు చేశారు. ఆదివారం సెలవు కావడంతో ఉత్సవానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఆత్మకూరు డిఎస్‌పి రామాంజినాయక్ ఆధ్వర్యంలో సిఐ సుబ్రమణ్యం పర్యవేక్షణలో ఎస్ఐలు లక్ష్మీనారాయణ, తిరుపాలు, పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ గోపికృష్ణ, మార్కెట్ యార్డ్ చైర్మెన్ వీరం ప్రసాదరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, దేవాలయ కమీటి చైర్మెన్ మందడి నారాయణరెడ్డి, సర్పంచ్ నాగిరెడ్డి, దేవాదాయ శాఖ అధికారి సాయికుమార్ యాదవ్, నాయకులు రమణారెడ్డి ,హనుమంతరెడ్డి, గిరీశ్వరరెడ్డి, దొరబాబురెడ్డి, పిక్కిలి శ్రీనివాసులు, పరమేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాడు సాగుచేయమని.. నేడు చేతులెత్తేస్తే.. ఎలా..!?

### పొగాకు రైతులను ముప్పుతిప్పలు పెడుతున్న.. కూటమి ప్రభుత్వం

**నంద్యాల, ఏప్రిల్ 13, ప్రభాతవార్త ప్రతినిధి**
పొగాకు సాగుచేసిన రైతులు ఏమిచేయాలో పాలుపోక ప్రభుత్వం స్పందించి తమ సమస్య తీరుస్తుందని ఆశతో ఎదురుచూసున్నారు. పంటసాగుచేయడానికి ముందు అహో, ఓహో అని చెప్పిన అధికారులు నేడు గిట్టుబాటు ధర కల్పించండి బాబు అన్ని విన్నవించుకున్నా పట్టించుకోకుండ ఏమిచేయలేమని చేతులెత్తేశారు. దీంతో పొగాకు రైతులకు అయోమయ పరిస్థితి తప్పలేదు. పొగాకు రైతులను రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ముప్పుతిప్పలు పెడుతున్నది. పొగాకు సాగుచేయమని అధికారులే చెప్పి పంట పండించిన తర్వాత అమ్ముదామంటే కొనుగోలు చేసే నాథుడే లేరని రైతులు వాపోతున్నారు. నాణ్యత, గ్రేడింగ్ పేరుతో రైతు పండించిన పంటను కొనకపోవడంతో ఆత్మహత్యలే శరణ్యమని ఉమ్మడి కర్నూలు జిల్లా రైతులు నిస్సహాయతను వ్యక్తం చేశారు. నంద్యాల, కర్నూలు, వైయస్ఆర్ జిల్లాల్లో పొగాకు పండించిన రైతులు నంద్యాల మార్కెట్‌యార్డులో పొగాకు కొనుగోలు చేస్తున్నారని తెలిసి అక్కడికి పొగాకుతో చేరుకోగా వారం నుంచి అప్పుడు కొంటాం, ఇప్పుడు కొంటాం అని చెప్పి తీరా పంటను చూశాక నీ పంటకు రూ.3వేలే ఇస్తాం, రూ.5వేలే ఇస్తామంటూ అధికారులు చెప్ప డంతో రైతులు నివ్వెరపోయారు. లక్షలు ఖర్చుపెట్టి పండించిన పంటకు కనీస గిట్టుబాటు ధర ఇవ్వకుండ నాణ్యత, గ్రేడింగ్ పేరుతో పొగాకు రైతులను ముప్పుతిప్పలు పెడుతున్నారు. రూ.15వేలు పొగాకు ధర ఉంటే నంద్యాలలో మాత్రం గ్రేడింగ్, నాణ్యత పేరుతో పొగాకు రైతు నడ్డి విరుస్తున్నారు. రూ.3వేలు ధర చెప్పడంతో అమ్మలేక వెనక్కు తీసుకుని వెళ్లలేక ప్రభుత్వఅధికారులు కనికరిస్తారేమో అని ఆశతో రైతులు మార్కెట్ యార్డులో పడిగాపులు కాస్తున్నారు.



## భక్తులతో మల్లన్న క్షేత్రం కిటకిటా..!



**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్13, ప్రభాతవార్త :** అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహా పుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తులతో క్యూలైన్లన్ని కిటకిటాలాడింది. భక్తులతో శ్రీగిరిక్షేత్రమంత జనసందోహంతో నిండుకుంది. భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీశైలంకు తరలివచ్చారు. ఈక్రమంలోనే శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపోయాయి. వరుసగా మూడు రోజులపాటు సెలవులు రావడంతో భక్తుల సంఖ్యా మరింత రెట్టింపు కావడంతో రహాదారి వెంట వాహనాలు గంటల తరబడి రద్ది నెలకొంది. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తిశ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామి అమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు. ఈ నేపథ్యాంలోనే ఆలయ పురవీదులన్ని భక్తుల సందడి నెలకోంది. ఈక్రమంలోనే ఆలయ క్యూలైన్లన్ని నిండి పోవడంతో మల్లన్న దర్శనం గంటల తరబడి భక్తులు వేచిఉంటున్నారు. ఎక్కడ చూసి భక్తులు కిక్కిరిసిపోయారు. మల్లన్న దర్శనబాగ్యం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్యనిర్వహణాదికారి యం. శ్రీనివాసరావు ఏర్పాట్లపై అధికారులను ఎప్పటికప్పుడు అడిగితెలుసుకున్నారు.

## సమసమాజ నిర్మాత.. యువతకు స్ఫూర్తి ప్రదాత.. అంబేద్కర్..!

**- బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి..బాబా సాహెబ్..**
**- నేడు ధార్శనిక నేత బిఆర్.అంబేద్కర్ 134వ జయంతి..**



**కోసిగి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త**
"దళిత బహుజనుల కోసం నూతన పేజిని సృష్టించిన ఘనత మహనీయుడు డా.బాబా సాహెబ్ అంబేద్కర్..గుడ్డి విశ్వాసాలే ఆచారాలుగా మారి అవిదురాచారాలై మానవత్వం మంటగలిసిన ఆనాటి భారతీయ సమాజంలో నెలకొని ఉన్న దురాచారాలను రూపుమాపి సమాజంలో సమానత్వ భావన కోసం వివిద కులాల ప్రజల మధ్య ఐక్యత నిర్మాణం చేయడం కోసం ఎందరో మహానుభావులు సంఘ సంస్కర్తలుగా నాటి సమాజంలో సంస్కరణలు తీసుకువచ్చి సమాజంపై ప్రగాఢ ముద్రను వేసి యువతకు ఆదర్శంగా నిలిచారు..ముఖ్యంగా దేశ భవిష్యత్తు కోసం భావి పౌరుల నిర్మాణం కోసం స్పష్టమైన ఆలోచన కార్యాచరణ కలిగిన ధార్శనిక నేత డా.బిఆర్. అంబేద్కర్.. తన అకుంఠిత దీక్ష దక్షతలతో జీవితాంతం దానిని ఆచరణలో చూపించిన నేత..జ్యోతిరావు ఫూలే ఉద్యమం ప్రారంభమై అప్పటికే వందేళ్లు గడిచినా కూడా చెరువు నీటి కోసం తామంతా రక్తం చిందించాల్సి రావడం అంబేద్కర్‌ను తీవ్రంగా కలిచి వేసింది.. ఆక్రోశం వెలికి వచ్చింది..మనో వేదనతో వంచితులైన పీడిత ప్రజలకు పోరాటాలే శరణ్యమని భావించి ఉద్యమాన్ని నిర్మించడం ద్వారా వారిని చైతన్య పరిచారు".. బాబాసాహెబ్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14వ తేదిన రాంజీ, మాలోజీ సక్పల్ భామాబాయి దంపతులకు మధ్యప్రదేశ్ రాష్ట్రం లోని రత్నగిరి జిల్లా అంబేవాడ గ్రామంలో జన్మించారు..తండ్రి బ్రిటీష్ ఆర్మీలో సుబేదారిగా పనిచేశారు.. ఆర్థిక కష్టనష్టాలతో చిన్నతనంలోనే తల్లి దూరమైంది.. తల్లిదండ్రులకు 13 మంది సంతానం కాగా, వీరిలో 9 మందిని మధ్యలోనే మృత్యువు కబలించగా, సోదరి, సోదరిమణులు మంజుల, తులసీ, బలరాం, ఆనందరావులతో అనేక కష్టనష్టాలకు ఓర్చి కాలం గడిపాడు.. చరిత్ర ఉన్నంత కాలం బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రతి ఒక్కరి గుండెల్లో నిమగ్నమై ఉంటారు..అంబేద్కర్ అంటేనే నిండైన భారతదేశం.. మహనీయుడు అంబేద్కర్ మరణించాక కూడా సజీవమై విశ్వమంతా వ్యాపించి ప్రపంచ మేధావిగా భావితరాలకు ఆదర్శంగా నిలిచిన మహోన్నతుడు..బడుగు బలహీన వర్గాలకు యావత్తు ప్రపంచానికి దిక్సూచి.. భారతదేశంలో సామాజికి, రాజకీయ, ఆర్థిక, సాంఘీక, సంక్షేమ హక్కుల రక్షణ చట్టంతో ప్రతి పౌరుడికి రాజ్యాంగం ద్వారా హక్కులను కల్పించారు.. అణగారిక కులాలకు వెలుగులు నింపి బౌద్ధమును మార్గదర్శక జూపి సాంచి చిహ్నంగా అశోక చక్రం ముచ్చెన్నెల జెండాను ఓటు హక్కు ద్వారా రాజ్యాంగం, రక్షణ కల్పించిన మిన్నజాతి బిడ్డగా ఎన్నో అవమానాలు, అంటరాని తనాన్ని అనుభవించాడు..ముఖ్యంగా విద్య, సమైక్యత, ఉద్యమం అనే మూడు సూత్రాల ఆధారంగా తన కార్యక్రమాలు రచించాడు.. తన జీవితంలో ఎదుర్కొన్న చేదు అనుభవాలను పునాదులుగా చేసుకొని విశ్వ వేదికలపై దీన దళితులు, అస్పృశ్యుల వేదనను వ్యధలను చాటి చెప్పి ప్రపంచాన్ని ఆలోచింపజేసారు.. అనేక దురాచారాలు శాస్త్రం పేరుతో చాలామణిలో ఉన్న సమయాన కుల బేధాలు..

• వివరాలు 2లో

## అధికారం చేపట్టిన పదినెలల్లోనే అభివృద్ధిపనులు

**- రాష్ట్రమంత్రి ఎన్ఎండి. ఫరూక్**

**నంద్యాల, ఏప్రిల్ 13, ప్రభాతవార్త ప్రతినిధి :** గత ఐదుసంవత్సరాల వైయస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీ పాలనలో అభివృద్ధి జరుగలేదని విమర్శిస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వచ్చిన పదినెలల్లోనే అభివృద్ధిపనులు చేపట్టామని రాష్ట్రమైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ అన్నారు. ఆదివారం గోస్పాడు మండలం తేళ్లపురి గ్రామంలో తెలుగుదేశం పార్టీ హయాంలో చేపట్టిన పనులు, రోడ్లు, కాలువలు, పలు అభివృద్ధి పనులనున మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలోనికి వచ్చిన వెంటనే రోడ్లు, కాలువలు, మంచినీటివసతి, వీధిదీపాలు వంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టిందన్నారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు చొరవతో రాష్ట్రం అభివృద్ధిపథంలో దూసుకుపోతుందని కితాబునిచ్చారు. ఇందుకు ప్రజలందరు సహకరించాలని కోరారు. ముఖ్యమంత్రి సహకారంతో నంద్యాలను అభివృద్ధిపథంలో నడిపిస్తామన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించే ఏకైక పార్టీ టిడిపి అని ఫరూక్ అన్నారు.



## ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మౌలిక సదుపాయాలు కల్పించండి

**- రాష్ట్రమంత్రి ఎన్ఎండి. ఫరూక్**
**: ఆసుపత్రికి అవసరమైన పరికరాల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇవ్వండి : జిల్లా కలెక్టరు**


**నంద్యాల, ఏప్రిల్ 13, ప్రభాతవార్త ప్రతినిధి**
ప్రతి నిత్యం సుమారు 1500 మంది రోగులు వచ్చే నంద్యాల సర్వజనవైద్యశాలలో రోగులకు అన్ని మౌలిక సదుపాయాలు కలిపించాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రిఇ ఎన్ఎండి.ఫరూక్ తెలిపారు. ఆదివారం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టరు జి.రాజకుమారి అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. కమిటీ సభ్యులు శ్రీదేవి, శ్రీరామమూర్తి, శివశంకర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.శ్రీదేవి, జిజిహెచ్ సూపరిండెంట్ మల్లేవ్వరి, డిఎంఅండ్‌హెచ్ఓ వెంకటరమణ, మున్సిపల్ కమీషనర్ నిరంజన్‌రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి ఎన్ఎండి.ఫరూక్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి రోజు 1500మంది రోగులు వచ్చే నంద్యాల సర్వజన వైద్యశాలకు మౌలిక సదుపాయాలతో పాటు వైద్యులు అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని సూచించారు ఆసుపత్రికి అసవరమైన వైద్య పరికరాలు, తాగునీటివసతి, మౌలికసదుపాయాల మరమ్మత్తులను ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ నిధుల నుంచి వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. ఇప్పటి నుంచి ప్రతి మూడునెలలకు ఒకసారి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహిచి అవసరమైన పరికరాలు, వైద్యసిబ్బంది, తదితర అంశాలపై చర్చించి అవసరమైన నిధులు సమకూర్చుకుని అన్ని మౌలిక సదుపాయాలు కలిపించాలని మంత్రి జిజిహెచ్ సూపరిండెంట్‌ను ఆదేశించారు. ప్రభుత్వ సర్వజనవైద్యశాలలో వైద్యులు అందరు అందుబాటులో ఉండి పేదవారి పట్ల మానవతా ధృక్పథంతో మంచి వైద్యసేవలు అందించి ప్రభుత్వ ఆసుపత్రికి గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఆసుపత్రిని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకుంటూ కార్పొరేటర్ ఆసుపత్రికి ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేయాలన్నారు. రహదారి ప్రమాదాలకు గురైన క్షతగాత్రులను ఇతర అత్యవసర వైద్యసేవలు అవసరమైన వారికి అందించేందుకు క్రిటికల్ కేర్ యూనిట్ ఎంతగానో ఉపయోగపడుతుందని, ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని మంత్రి ఆదేశించారు. గతంలో పెండింగ్‌లో ఉన్న ఎలక్ట్రికల్, ప్లంబరింగ్, స్టేషనరీ, సిసికెమెరా, తదితర వాటి బిల్లులకు సంబంధించిన నిధులను ఆమోదించామన్నారు. ఆసుపత్రికి అవసరమైన తాగునీటి సౌకర్యాన్ని అమృత్ స్కీం క్రింద ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీసనర్‌ను మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టరు జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజనవైద్యశాలకు ఎంతోనమ్మకంతో వచ్చే పేదప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యసిబ్బందిని ఆదేశించారు. ఆసుపత్రిలో అన్ని వసతులను మరింత పటిష్టం చేసి వినియోగంలోనికి తీసుకురావాలన్నారు. ఆసుపత్రిలో పారిశుద్యలోపం, టాయిలెట్ల నిర వ్యహణలేకపోవడం, త్రాగునీటి సమస్య, పరికరాలు లేకపోవవడం, పరికరాలు ఉంటే టెక్నీషియన్ లేకపోవడం, తదితర లోపాలు ఉన్నట్లయితే ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సభ్యులు కమిటీ దృష్టికి తీసుకు వచ్చారన్నారు.. వాటన్నింటిని ప్రాధాన్యత క్రమంలో సమకూర్చాలని జిజిహెచ్ సూపరిండెంట్ ను కలెక్టరు ఆదేశించారు. సిఎస్ఆర్ నిధులతో ఆర్ఓ ప్లాంటు, సిసికెమెరాల ఏర్పాటు చేయిస్తామన్నారు. ప్రొసీజర్ ప్రకారం అంచనాల ప్రతిపాదనలు సిద్ధంచేసి దస్త్రాలు పంపాలని కలెక్టరు ఆదేశించారు. అల్ట్రాసౌండ్, ఎండోస్కోపి, దయాలసిస్, ఎక్స్‌రే ఎక్విప్‌మెంట్, బ్లడ్‌బ్యాంకులో రిఫ్రిజిరేటర్లు, 24గంటల ల్యాబ్, బయోకెమిస్ట్రీకి సంబంధించిన డిస్టిల్‌వాటర్, తదితర రోగులకు అవసరమైన వైద్యపరికరాలను ఆసుపత్రి అభివృద్ధి నిధుల నుంచి వినియోగించుకునేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టరు ఆదేశించారు. ఆసుపత్రికి అన్నివిధాల సపోర్టు ఇచ్చి వచ్చేరోగులకు మెరుగైన వైద్యసదుపాయం కల్పించేలా అన్ని ఏర్పాట్లు చేస్తామని కలెక్టరు తెలిపారు. ఆసుపత్రిలో నీటికొరత లేకుండ మున్సిపల్ అధికారులు సమన్వయంతో ఏర్పాటుకు కృషి చేస్తామన్నారని కలెక్టరు తెలిపారు.



## డ్యూటీలకు డుమా.. రైతు బజార్ ఎస్టేట్ అధికారినీ

**: సెలవు తీసుకోకుండా డ్యూటీలకు డుమ్మా**
**: తనకు ఎలాంటి సమాచారం అందలేదన్న ఏడిఎం**

**కల్లూరు ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**
అమ్మీన్ అబ్బాస్ నగర్ లోనీ రైతు బజార్ ఎస్టేట్ అధికారిని డ్యూటీలకు డుమ్మా కొట్టింది వివరాల్లోకి వెళితే ఉదయము రైతు బజార్ విధులకు హాజరు కావాల్సిన సమయం కంటే ప్రతి దినము ఆలస్యంగా రావటం ఒకవేళ ఆలస్యమైతే ఆరోజు పూర్తిగా రాని సందర్భాలు చాలా ఉన్నాయని అక్కడివారు తెలుపుతున్నారు. ఆదివారము పైగా అందరికీ సెలవు కాబట్టి ఎంక్వాయిరీకి ఎవరు రారులే అనుకొని ఎస్టేట్ అధికారిని, అధికారులకు ఎటువంటి. ఇన్ఫర్మేషన్ కాని సెలవు కానీ తీసుకోకుండా డ్యూటీకి డుమ్మా కొట్టారు. అయితే ఈమె గతంలో కొత్తపేట రైతు బజార్ లో కూడా పలు పర్యాయాలు డ్యూటీలకు సరిగా రావడం లేదని ఆరోపణలు ఉన్నాయి. అంతే కాకుండా అక్కడ అమ్మకం దారుల దగ్గర అధిక వసూలు చేస్తున్నారనే గతంలో ఈమె పైన రైతు బజార్ లోని అమ్మకం దారులు అందరూ కలిసికట్టుగా కొత్తపేట రైతు బజార్ నుండి పంపించేయవలసిందిగా స్పందనలో ఫిర్యాదులు కూడా చేసిన సందర్భము లేకపోలేదు. గత కొన్ని రోజుల కిందట రైతు బజార్ ఎస్టేట్ అధికారులను సాధారణ బదిలీలలో ఈ అధికారిని నీ వెంకటరమణ కాలనీలో ఉన్న అమీన్ అబ్బాస్ నగర్ రైతు బజార్ కు బదిలీ చేయడం జరిగింది. అయినా కూడా ఈమె ప్రవర్తన ఏ మాత్రం కూడా మారలేదనేది ఆమ్మకం దారులు అంటున్నారు అయితే ఆదివారం పూట సెలవు కావడంతో ప్రజలు రైతు బజార్లలో కూరగాయలకు కొనటానికి ఎక్కువ వచ్చే అవకాశం ఉంది. ఆదివారం కచ్చితంగా విధులకు హాజరవ్వాల్సిన సందర్భం ఉన్న ఎస్టేట్ అధికారినినీ అడిగే వారు లేక విధులకు సరిగా రావడం లేదని రైతు బజార్ లోని అమ్మకం దారులు అంటున్నారు. రైతు బజార్ ఎస్టేట్ అధికారిని డ్యూటీకి డుమ్మా కొట్టిన విషయమై వార్తా విలేకరి ఏడిఎం నారాయణమూర్తి నీ అడగగా తమకు ఎలాంటి సమాచారం కానీ లీవ్ లెటర్ కాని అందలేదని తెలిపారు.



## ఘనంగా అభయాంజనేయస్వామి విగ్రహ.. ధ్వజస్తంభ ప్రతిష్టాపన

**- కార్యక్రమంలో పాల్గొన్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి**



**గడివేముల, ఏప్రిల్13, ప్రభాతవార్త;** మండలంలోని బూజునూరు గ్రామ పంచాయతీ మజారా గ్రామమైన గ్రంధివేముల గ్రామంలో ఆదివారంనాడు గ్రామపెద్దలు సీనియర్ టీడీపీ నాయకులు పంట రామచంద్రారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన శ్రీశ్రీశ్రీ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమానికి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే చేతులమీదుగా అర్చకులు శ్యాంసుందర్‌శర్మ ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు, ఆకు పూజలు, కుంకుమార్చన తదితర విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులు, ప్రజలు సుఖ సంతోషాలతో, పాడి పంటలతో బాగా అభివృద్ధి చెందాలని, సకాలంలో వర్షాలు కురవాలని ఆంజనేయస్వామికి పూజలు చేసినట్లు ఎమ్మెల్యే చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను సీఎం చంద్రబాబునాయుడు నెరవేరుస్తున్నారన్నారు. వచ్చే నెలలో తల్లికి వందనం పథకంతో పాఠశాలకు వెళ్లే చిన్నారులు కుటుంబంలో ఎంతమంది ఉంటే అంతమందికి వర్తిస్తుందని తెలిపారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సీఎం చంద్రబాబునాయుడితోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, సర్పంచ్ అనసూయమ్మ, మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, యువ నాయకుడు దిలీప్‌కుమార్‌రెడ్డి, మద్దిలేటిరెడ్డి, కె.బి.మల్లికార్జున, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమసమాజ నిర్మాత..యువతకు స్ఫూర్తి ప్రదాత..అంబేద్కర్..!

(మొదటి పేజీ తరువాయి ) :

హెచ్చు తగ్గులను రూపుమాపి నవ భారత నిర్మాణం కోసం తన జీవిత కాలం నిబద్ధతతో కృషి చేసిన మహానీయుడు అంబేద్కర్.. తన జీవిత కాలంలో స్కాలర్‌షిప్‌లతో ఉన్న విద్యనభ్యసించి ఈ దేశ సమాజ రుగ్మతలను రూపు మాపేందుకు అహర రహరం శ్రమించిన వేధావి.. స్వాతంత్ర్యా నంతరం దీనుల ఉద్ధరణకు రిజర్వేషన్ల అవిశ్యకతను గుర్తించి వాటిని సక్రమంగా అమలు జరిపేందుకు చట్టపరంగా రాజ్యాంగంలో పకడ్బందీ ఏర్పాట్లు చేసారు అంబేద్కర్..

**విద్యతోనే వ్యవస్థలో మార్పు:** విద్యతోనే వ్యవస్థలో మార్పు తీసుకురావాలని చిన్నప్పటి నుండే అంబేద్కర్ విద్యపై మక్కువతో 1908లో మె ట్రుక్యూలేషన్, బీఏ, సైన్సు, ఎకనామిక్స్‌తో అప్పటి బొంబాయి యూనివర్సిటిలో 1912లో దళిత జాతిలోనే మొట్ట మొదటి గ్రాడ్యూయేట్. అమెరికాలో 1915లో ఎంఏ, 1917లో కొలాంబియా యూనివర్సిటీ నుండి ఆర్థికశాస్త్రంలో పిహెచ్‌డి పట్టా, ఆసీయా ఖండంలోనే మొట్టమొదటి డాక్టరేట్ పట్టాను పొందారు.. చిన్నప్పుడు పాఠశాల గదిలో ఓ మూలకు కూర్చొబెట్టారు..తాగడానికి నీళ్లు కూడా ఇచ్చేవారుకాదు.. 1923లో డీఎస్సీ ఆర్థిక శాస్త్రం, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ మొదటి, చివరి భారతీయుడుగా నిలిచారు.. లండన్‌లో ఆర్థికశాస్త్రంలో రెండు సార్లు పీహెచ్‌డీ పూర్తి చేసారు..1923లో లండన్‌లో బారిష్టర్‌గా మొట్టమొదటి ప్రపంచస్థాయి న్యాయవాదిగా ఎల్ఎల్‌డీ, పొలిటికల్ ఎకానామిక్ జర్మనీ, కొలాంబియా, ఉస్మానియా యూనివర్సిటీల్లో పిహెచ్‌డీ పట్టాను అందుకున్నారు.. లండన్ విశ్వ విద్యాలయంలో తన 8 ఏళ్ల పిహెచ్‌డీని మూడేళ్లల్లో పూర్తి చేసిన మహామేదావి.. ఇక లండన్ యూనివర్సిటి లైబ్రరిలో ఉన్న పుస్తకాలను వదలకుండా చదివిన జ్ఞాని అంబేద్కర్.. 1906లో రమాబాయిని వివాహం చేసుకున్నాక, రమాబాయి పిడకలు అమ్ముకుని తన చదువుకు డబ్బు పంపించేది.. రక్తహీనతతో ఆమె 1935లో మరణించారు.. తాను బౌద్ధమతం స్వీకరించినప్పుడు 5 లక్షలకు మంది బౌద్ధం వైపు పయనించారు..అంబేద్కర్ రాజ్యాంగ నాయకుడిగా షెడ్యూల్ కులం ఫెడరేషన్, ఇండిపెండెంట్ లేబర్‌పార్టీ, రిపబ్లికన్ పార్టీని స్థాపించారు..తన సంపాదిక ద్వారా మూక్‌నాయక్, బహిష్కృత భారత్, సమత, జనత ప్రభుత్వ భారత్ పత్రికలకు సంపాదకులుగా పనిచేసారు..మహిళల హక్కుల కోసం విద్య, ఆర్థిక సమానత్వం కోసం తన మంత్రి పదవిని సైతం వదిలేశారు..

**రిజర్వేష్ల గురించి:**
రిజర్వేషన్ల యొక్క చారిత్రక అవసరాన్ని నొక్కి చెబుతూ రిజర్వేషన్లు ఊత కర్రల వంటివి అని అంబేద్కర్ అన్నారు.. విద్యా, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు ఏర్పర్చడం అంటే సమాజంలోని అన్ని వర్గాల వారు రాజకీయ, ఆర్థిక, సామాజిక కార్యకలాపాల్లో భాగస్వామ్యం కావడం అన్నట్లే.. శతాబ్దాలుగా వెనుకబడ్డ ప్రజానీకానికి సాంఘీక న్యాయాన్ని తద్వారా సామాజిక గౌరవాన్ని అందించి ఆర్థిక సమానత్వం కల్పించి రాజకీయ భాగస్వామ్యం ఏర్పర్చిన నాడే రిజర్వేషన్ల లక్ష్యం నెరవేరుతుందని అంబేద్కర్ చెప్పిన విషయం నేటి రాజకీయ నాయకులు రాజకీయ లబ్ధికి రిజర్వేషన్ల అంశాన్ని వాడుకుంటున్న వారికి చెంపపెట్టు పై అంబేద్కర్ చేసిన ప్రకటన లాంటింది..

**అంబేద్కర్ భారతీయత:**
1956వ సంవత్సరం అక్టోబరు 14న నాగపూర్ దీక్షా భూమిలో బౌద్ధ మతాన్ని స్వీకరించడానికి ముందు బౌద్ధ మతం భారతీయ సంస్కృతిలో భాగమైనది.. నేను మతం మార్చుకోవడం వల్ల దేశ చరిత్ర గానీ, సంస్కృతిగాని, సంప్రదాయం గాని నష్టపడకుండా జాగ్రత్త వహిస్తున్నానని ప్రకటించడలో అంబేద్కర్ శ్వాస, ధ్యాస, దేశం అని భారతీయ సంస్కృతి స్వాతంత్ర్యం సమానత్వం, సౌభ్రాతృత్వం పట్ల నిబద్ధత ఆయన వ్యాఖ్యల్లో ప్రతిధ్వనిస్తోంది.. నేటి సమాజం కులాల కుళ్లతో వర్గాల వైషమ్యాలతో కునారిల్లుతుందన్నది సుస్పష్టం..అంటరాని తనంతో పాటు అసమా నతలు తలెత్తుతున్నాయి.. నాటి నేతలు చెప్పిన సిద్ధాంతాలు వారు చేసిన ఆలోచనలు నేడు వివాదాస్పదం అవుతునే ఉన్నా నేటికి అంబేద్కర్ ప్రవచిత సిద్ధాంతాలు ప్రతి సమస్యకు పరిష్కారం చూపడం ప్రతి ఉద్యమాల్లో చూస్తూనే ఉన్నాం..

**నేటి యువతకు అంబేద్కర్ ఆలోచనలు అనుసరణీయం:**
అంబేద్కర్ తన కలలు పూర్తిగా సాకారం కాకుండానే వెళ్లి పోయారు.. నేటి పరిస్థితుల్లో సామాజిక సమానత్వం జరగాలంటే నేటి యువత విద్యార్థులు ఈ సామాజిక సమస్యను సవాలుగా తీసుకుని విద్యార్థి సంఘాల ప్రతినిదులు, రాజకీయ నాయకులు సమానత్వ సామాజిక నిర్మాణానికై ఉద్యమించాల్సిందే..ఆయన కలలు సాకారం కావడానికి ఎంతో సమయం పట్టదు.. అంబేద్కర్ ఆశయ సాధన కోసం నేడు వీధి వీధిన వెలసిన ఆయన విగ్రహాలు నిరంతరం స్ఫూర్తిని, లక్ష్య సిద్ధిని కల్పించే దిశగా మార్గదర్శకం చేస్తూనే ఉంటాయి..1956 డిసెంబరు 6న ఆయన తుదిశ్వాస విడిచాడు.. రాజ్యాంగం రాసిన అంబేద్కర్‌కు నేడు ప్రపంచమంతా కొలుస్తోంది..

## నిరుద్యోగ యువత సాధికారతే లక్ష్యం




**ఆదోని అర్బన్,ఏప్రిల్ 13,ప్రభాతవార్త :** విద్యార్థులు,నిరుద్యోగ యువత సాధికారతే లక్ష్యంగా ఇంపాక్ట్ మైండ్ పవర్ ఆర్గనైజేషన్ పనిచేస్తుందని నిర్వాహకులు అన్నారు. ఆదివారం మంగళాంజనేయ స్వామి దేవాలయంలో ఒకరోజు ఉచిత వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టుటౌన్ సిఐ రాజశేఏఖర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కెరీర్ మార్గదర్శకత్వం,ప్రజా ప్రసంగం వంటి వివిధ అంశాలపై సిఐతో పాటు పలువురు ప్రసంగించారు. అలాగే చాలామంది తమ అనుభవాలను పంచుకున్నారు. అదేవిధంగా సర్టిఫైడ్ శిక్షకులు విజయ్ జరంగ్ మరియు మర్రిస్వామి ప్రయత్నాలను అభినందించారు. ఈ రకమైన కార్యక్రమాలను విద్యార్థులు,యువకులు ఉపయోగించుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**తుగ్గలి,ఏప్రిల్ 13,ప్రభాతవార్త:**



తుగ్గలి మండలం పరిధిలోని రాంపురం గ్రామంలో వెంకటేషన్ (33) అనే వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గత మూడు సంవత్సరాల క్రితం తమిళనాడు రాష్ట్రానికి చెందిన రాజేశ్వరితో స్నేహం ఏర్పరుచుకొని సహజీవనం చేస్తూ రెండు సంవత్సరాల క్రితం రాంపురం గ్రామానికి తీసుకొచ్చి జీవనం చేస్తున్నారు. కొన్ని రోజుల నుండి వారి మధ్య మనస్పర్థలు రావడంతో గత నెల 14న వెంకటేష్ ఇంటిలోనే రాజేశ్వరీ ఉరివేసుకొని చనిపోయింది. దీంతో వెంకటేష్ ఒంటరి తనానికి లోనై జీవితం మీద విరక్తి చెంది తన ఇంటిలేనే 12వ తేదీ ఉరివేసుకొని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## శ్రీగిరిలో వైభవంగా పల్లకీ ఉత్సవం



**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్13,ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా) జరిపించ బడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## 16న నందికొట్కూరు పట్టణ బంద్

**నందికొట్కూరు,ఏప్రిల్ 13,ప్రభాతవార్త:**



ఈ నెల 16న నందికొట్కూరు పట్టణ బంద్‌కు పైప్‌లైన్ పైన ఏర్పడిన జాయింట్ యాక్షన్ పిలుపు నిచ్చింది. ఆదివారం మున్సిపల్ చైర్మన్ చాంబర్‌లో కౌన్సిలర్ చాంద్‌బాష అధ్యక్షతన జాయింట్ యాక్షన్ సమావేశం జరిగింది. ముచ్చుమర్రి నుండి ఒర్వకల్లు స్టీల్ ప్లాంట్ అవసరాల నిమిత్తం నీటిని తీసుకెళ్ళేందుకు పైప్‌లైన్ పనులు ప్రారంభమయ్యాయి. మున్సిపల్ (పట్టణంలో)పరిధిలో పట్టణంలో భారీగా గుంతలు తీసి పైప్‌లైన్ తీయడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదురు కావడం కాకుండా పైప్‌లైన్ లీక్ అయితే తీవ్రంగా నష్టం జరుగుతుందని దీంతో దుకాణాల సముదాయాలు పూర్తిగా నాశనం అవుతాయని కావున పైప్‌లైన్ పనులు ప్రత్యామ్నాయ మార్గం(పట్టణ బయట) ద్వారా తీసుకెళ్ళాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. దీంతో పైప్‌లైన్ పనులను వ్యతిరేకిస్తూ జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటుతో కొన్ని తీర్మానాలను చేశారు. 14వ తేదీ పట్టణంలోని దుకాణాలతో సంతకాల సేకరణ, 15న జిల్లా కలెక్టర్, ముఖ్యమంత్రికి,ఎం.పి. ఎమ్మెల్యే,సి.ఐ. తహాసిల్దార్ లకు వినతి పత్రాలు ఇవ్వడం, 16న నందికొట్కూరు పట్టణ బంద్ చేయాలని తీర్మానం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వరరావు, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు వై.నరసింహ్మలు,కిరాణం అసోసియేషన్ నాయకులు మన్సూర్ బాష, క్లాత్ అసోసియేషన్ నాయకులు సత్యనారాయణ,సిపిఐ నాయకులు శ్రీనువాసులు, బంగారం దుకాణం అసోసియేషన్ నాయకులు వెంకటేశ్వర్లు, లడ్డూ, సలాం తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రజ్ఞ విద్యార్థుల మార్కుల ప్రభంజం




**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 13, ప్రభాతవార్తః**

ఇంటర్ ఫలితాల్లో ఆళ్లగడ్డ ప్రజ్ఞ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు మార్కుల ప్రభంజనం సృష్టించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసిలో బి శ్వేత 470/464 మార్కులు సాధించి తాలూక స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచారు. అలాగే పి రాజశేఖర్‌రెడ్డి 463, జి వి సులోచన 463, మార్కులతో ద్వితీయస్థానంలో జి జస్విత 462 తృతీయస్థానాల్లో మంచి మార్కులు సాధించారు. జూనియర్ బైపీసి విభాగంలో బి షంషాద్ భాను 440/424 మార్కులు జి హేమగంగ 421, కె రిహాన మున్ని 416 మార్కులు సాధించారు. సిఈసి విభాగంలో డి పావన తేజ 500/432 మార్కులు, ఆర్ పావని 424, ఎస్ ఓబులేసు 411 మార్కులు సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరం ఎంపీసి విభాగంలో జె మౌలిక 984/1000, సి వైష్ణవి 984 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. ఎస్ సత్యసాహితి 965, ఎస్ భవిత 962 మార్కులు సాధించారు. సీనియర్ బైపీసి విభాగంలో ఎస్ సాధియా 971, ఎస్ సమీరా 945, బి భూమిక 945, ఎం నాగధనుష్ 938, సిఈసి విభాగంలో ఎస్ మధుమణి 920 మార్కులుతో ప్రజ్ఞ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ప్రధాన ఆచార్యులు అధ్యాపకులు అభినందించారు.

## రామళ్లకోటలో అంగరంగ వైభవంగా వనంశ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి రథోత్సవం



**వెల్దుర్తి,ఏప్రిల్13,ప్రభాతవార్త**

మండలంలోని రామళ్లకోట గ్రామంలో ఆలయకమిటీ,గ్రామపెద్దల సహకారంతో వనం శ్రీలక్ష్మీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాలు ఈనెల 6 నుంచి 14వ తేదివరకు దాతలు,భక్తుల సహకారంతో నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం శ్రీవనంలక్ష్మీవెంకటేశ్వరస్వామి వార్ల రథోత్సవం కొప్పరపు రామయ్యశెట్టి,కుమారులు,దాదిరెడ్డి సురేంద్రనాథరెడ్డి,దాదిరెడ్డి జగన్నాథరెడ్డిచే పూజా కార్యక్రమాల అనంతరం నిర్వహించారు.భక్తులు వందలాదిగా తరలివచ్చి తేరుబజారులో స్వామి వారి రథోత్సవంను లాగారు.రాత్రి పారువేట-చదువుల మూగి నరసింహుడు, మల్లికార్జున, పెద్దమద్దయ్య, మహేష్‌లచే జరిపించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వెల్దుర్తి ఎస్సై అశోక్,ఏఎస్సై శివారమిరెడ్డి,హెడ్‌కానిస్టేబుల్ రాముడు,పోలీస్ సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ పి.నిర్మల,ఎంపిటిసి శ్రీమతి కొత్తూరు నాగలక్ష్మమ్మ,ఆలయకమిటీ చైర్మెన్ పి.యల్లయ్య,వెల్దుర్తి గ్రూపు దేవస్థానాల కార్యనిర్వాహణ అధికారి బి.ఆంజనేయులు, పంచాయతీకార్యదర్శి రాధిక,విఆర్వో వెంకటేశ్వర్లు ,గ్రామపెద్దలు రాధాక్రిష్ణారెడ్డి,మాజీ ఎంపిటిసి దాదిరెడ్డి క్రిష్ణారెడ్డి,మాధవస్వామి,రామక్రిష్ణఆచారి,సనిమిరి మద్దయ్య,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**'కొత్తపల్లె, ఏప్రిల్ 13, ప్రభాతవార్తః**

మండల పరిధిలోని గోకవరం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాని న్ని నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రిటైర్డు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాని ఉపాధ్యాయులు మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వల ద్వారా కార్యక్రమం ప్రారంభమై స్వర్గీయ జి పుల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళ్లు అర్పించారు. రిటైర్డు ప్రధానోపాధ్యాయులు నరసింహారావు శ్రీసత్యం మాట్లాడుతూ విద్యార్థులే భావి భారత పౌరులన్నారు.ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు వారి యొక్క చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకొని ఆనందించారు. మన పాఠశాలలో చదివిన ప్రతిభగల పేద విద్యార్థులకు చేయూత అందించాలని పూర్వ విద్యార్థుల వారు కోరారు. పూర్వ విద్యార్థులు ఈకార్యక్రమానికి విచ్చేసినటువంటి ఉపాధ్యాయ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోకవరం పాఠశాల అభివృద్ధిలో తోడ్పడతామని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈపాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు ఆర్మీ, వివిధ ప్రభుత్వ, మరియు ప్రైవేట్ రంగాల్లో పనిచేస్తున్నారు. వారు మంచి ఉన్నతమైన స్థాయిలో ఉన్నారని తెలిపారు. పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్షులు డా.మన్సూర్ బాషా,ఉపాధ్యక్షులు పుల్యాల చంద్రారెడ్డి, సహాధ్యక్షులు శింగారం వెంకటరమణా (రంగా) ఎం నాగస్వామి, ప్రధాన కార్యదర్శి ఎం రామకృష్ణ, దినేష్, చాంద్‌బాషా, టీచర్ జె వెంకటస్వామి, వివిధ గ్రామాల పూర్వ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాని న్ని విజయవంతం చేశారు.

## జూనియర్ బైపీసీలో 430 మార్కులు సాధించిన ఆదర్శరైతు కుమారుడు



**గోనెగండ్ల,ఏప్రిల్,13,ప్రభాతవార్త :** గోనెగండ్లకు చెందిన కారుమంచి షేక్ అహమ్మద్ సాధరణ రైతు అయితే ఆయన కుమారుడు షేక్ అసిఫ్ జూనియర్ ఇంటర్ బైపీసీ లో 440కు గాను 430 మార్కులు సాధించాడు.దీంతో ఆదర్శరైతు కుటుంబంలో ఆనందం వెల్లి విరిసింది.షేక్ అసిప్ విజయ వాడలోని గోసాలిటీస్ ఎడ్యుకేషన్ ఇన్‌ట్యూట్‌లో ఇంటర్ మీడియట్ చదువుతున్నారు.ఈ సందర్భంగా షేక్ అసిప్ మాట్లాడుతూ ఎంబీబీఎస్ సీట్ సాధించి వైద్యవృత్తిలో స్థిరపడాలని పేదలకు ఉచిత వైద్యం చేయాలన్నది తన గోల్ అని తెలిపారు.

## ఘనంగా మట్టల ఆదివారం వేడుకలు



**మంత్రాలయం,ఏప్రిల్ 13,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలో క్రైస్తవ సోదరులు ఆదివారం మట్టల ఆదివారం పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యంగా మండలంలోని మంత్రా లయం, మాధవరం, రాంపురం, కాచాపురం,రచ్చుమర్రి, మాలపల్లి,సింగరాజనహళ్ళి, వగరూరు, వి.తిమ్మాపురం, బూదూరు,సూగూరు,చిలకలకడోణ,కల్లుదేవకుంట,చెట్నహళ్ళి తదితర గ్రామాల్లో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మట్టలు పట్టుకొని క్రైస్తవ సోదరులు పురవీధులగుండా ఊరేగించారు.డిసి వేదనాయకం, జాన్‌వెస్లీ,రాజన్న ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల సంఘపెద్దలు పాల్గొన్నారు.

## అశ్రునయాలతో మాణిక్యప్ప అంతక్రియలు

**ఆస్పరి,ఏప్రిల్ 13,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని జొహారాపురం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మాణిక్యప్ప అశ్రు నయాలతోఆదివారం అంతక్రియలు జరిగాయి. 1980 నుండి మాణిక్యప్ప పార్టీ కోసం పని చేశారని నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడని పలువురు వక్తలు కొనియాడుతు ఆయన పార్థీవదేహాని పూలమాలలు ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్వి గౌస్ దేశాయ్,సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ, వ్యవసాయ కార్మీక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.నారాయణ, జిల్లా నాయకులు, మండల నాయకులు, స్తానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కన్నుల పండగగా..లంకాదహనం



**హొళగుంద,ఏప్రిల్,13,ప్రభాతవార్త :** మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో వెలిసిన శ్రీ పోతలింగేశ్వర స్వామి 28వ రథోత్సవం సందర్భంగా గ్రామంలోని శ్రీ పోతలింగేశ్వర స్వామి దేవాలయ ఆవరణములో లంక దహన కార్యక్రమం నిర్వహించారు ఈ లంక దహన కార్యక్రమానికి గ్రామం నుండి కాక చుట్టుపక్కల గ్రామాల నుండి భారీగా తిలికెచేందుకు వచ్చారు ఈ కార్యక్రమం భాగంగా ఈ కార్యక్రమంలో భాగంగా గుండు రాయి ఎత్తు పోటీలు నిర్వహించారు వందవగలి గ్రామానికి చెందిన సరాబా 80కేజి వందవాగిలి సుభాన్ 80 కేజీ గజ్జెహల్లి శివలింగ 80కేజీ దాసరి సుబ్బు 110 కేజీ +130కేజీ హరివాణం బసవ 130కేజీ ఆరుబోట్ల నాగరాజు 100కేజి ఎత్తుకొని భౌరా అనిపించారు పోతలింగేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాలు భాగంగా ఎస్సై దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో భారీగా పోలీసు నిర్వహించారు

## లింగదహళ్లి గ్రామంలో 144 సెక్షన్ అమలు

**హొళగుంద,ఏప్రిల్,13,ప్రభాతవార్త :** మండల పరిధిలోని లింగదహళ్లి గ్రామంలో 14.04.2025 వ తేదీ నుండి తహసీల్దార్ మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ హొళగుంద 144 సి ఆర్ పి సి ఆర్డర్స్ జారీ అయ్యాయని ఎస్సై దిలీప్ కుమార్ తాసిల్దార్ నిజాముద్దీన్ తెలిపారు కావున లింగదహళ్లి గ్రామంలో నలుగురు అంతకంటే ఎక్కువ మంది గుమికుడి ఉండకూడదు అని సభలు సమావేశాలు ఏర్పాటు చేయడం, ర్యాలీలు నిర్వహించడం నిషేడించందమయినది వారు తెలిపారు కావున గ్రామంలో ప్రతి ఒక్కరు తప్పక పాటించాల్సిందిగా వారు తెలిపారు

## క్యాన్సర్‌తో బాధపడుతూ ..

**-జూనియర్ ఇంటర్‌లో 420 మార్కులు సాధించిన సృజనామృత**



**గోనెగండ్ల,ఏప్రిల్,13,ప్రభాతవార్త :** క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ జూనియర్ ఇంటర్ బైపీసీ పరీక్షలో 440 మార్కులకు గాను 420 మార్కులు సాధించి సృజనామృత అనే బాలిక తోటి విద్యార్థులకు అందరికి ఆదర్శంగా నిలిచింది. చదువుపై పట్టుదల శ్రద్ధ ఉంటే ఏదైనా సాధించివచ్చునని రుజువుచేసింది.సృజనామృత కర్నూలు పట్టణంలో శ్రీ చైతన్య కళాశాల యందు జూనియర్ ఇంటర్ బైపీసీ చదువుతుంది. సృజనామృత తల్లిదండ్రులది స్వంత గ్రామం గోనెగండ్ల అయితే తండ్రి ఉరుకుందగౌడ్ ఉద్యోగ రీత్య ఏపీఎస్‌పీ రెండవ బెటాలిన్ నందు స్పెషల్ పోలీస్‌గా విధులు నిర్వహిస్తున్నాడు.ఉరుకుందగౌడ్,భార్య జానకి వీరికి ఒక కుమారుడు,ఒక కుతూరు ఉన్నారు.కూతురు సృజనామృత,కుమారుడు భగీరతగౌడ్,వీరు కర్నూలు నిర్మలనగర్ నందు నివాసం ఉంటున్నారు.అయితే సృజనామృత కు 8వ తరగతి నుంచి కర్నూలులోని శ్రీచైతన్య కళాశాల యందు చదువుతుంది.విధివశాత్తు సృజనామృతకు 10వ తరగతి చదువుతున్న సమయంలో క్యాన్సర్ వ్యాధి సోకింది.గత రెండేళ్లుగా వ్యాధి నయం చేసేందుకు గాను హైదరాబాద్‌లోని ఓమేగా ఆసుపత్రి యందు చికిత్స పొందుతుంది.పదవ తరగతి పరీక్షల సమయంలో ఉదయం పరీక్షలు వ్రాసి సాయంత్రం ఆసుపత్రి యందు చికిత్స పొందాల్సి వచ్చేది.అలాగే పరీక్ష వ్రాసి పదోతరగతిలో 493 మార్కులు సాధించింది. అలాగే చికిత్స పొందుతూ ప్రస్తుతం జూనియర్ ఇంటర్ బైపీసీ పరీక్షలలో 420 మార్కులు సాధించి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచింది.విషయం తెలుసుకున్న గోనెగండ్లలోని బాలిక బందువులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఇంటర్ ఫలితాలలో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థినులు ప్రతిభ


**- ఫస్ట్ ఇయర్ 45 శాతం... -సెంకడ్ ఇయర్‌లో 71శాతం**



**గోనెగండ్ల,ఏప్రిల్,13,ప్రభాతవార్త :** గోనెగండ్ల మండల పరిధిలోని గాజులదిన్నె ప్రాజెక్టు సమీపంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ నందు ఇంటర్ పరీక్ష ఫలితాలలో మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభను కనపరిచారు.జూనియర్ ఇంటర్‌లో 126 మంది విద్యార్థులకు గాను 57 మంది విద్యార్థులు పాస్ ఆయ్యారు.సీనియర్ ఇంటర్‌లో 113 మందికి గాను 80 మంది విద్యార్థులు పాస్ అయ్యారు.సీనియర్ ఎంపీసీ విద్యార్థి మహేంద్ర 974 మార్కులు సాధించాడు.సీనియర్ ఎంపీసీలో సంధ్య 974 మార్కులు,ఎంపీసీలో అనిత 970 మార్కులు,సీనీయర్ బైపీసీలో శ్రీజా 974 మార్కులు,సీఈసీలో వైశాలి 934 మార్కులు సాధించారు.అలాగే జూనియర్ ఎంపీసీలో శిల్ప 439,ఇందు435,సోని 430,బైపీసీలో చంద్రకాలి 416 మార్కులు సాధించారు.ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ షహినా పర్విన్ వారి సిబ్బంది,వద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## 41సంవత్సరాల 80 మంది అపూర్వ కలయిక

**: 1984-87 డిగ్రీ విద్యర్థులు : ఎక్కడో పుట్టా ం ఎక్కడో పెరిగాం ఇక్కడ కలిశాం**



**కోవెలకుంట్ల,ఏప్రిల్ 13,ప్రభాతవార్త**

చదువు అనే మహా అయుదము ఎంతో ఎక్కడ పుట్టి ఎక్కడో పెరిగి కేవలము విద్యాలయంలో కులుసుని వీడిన 80మంది డిగ్రీ విద్యార్థులు 41 సంవత్సరాల తరువాత అందరు కలిసిన వేళ వారి అనందమునకు అవదులు లేవు.కోవెలకుంట్ల ప్రభుత్వం డిగ్రీ కాలేజిలో 1984-1987 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు 41 సంవత్సరాల తర్వాత అపురూప సమ్మేళం జరిగింది ఈ కలియిక మూల రాంమోహన్‌రెడ్డి సారథ్యంలో జరిగింది. అందులో బాగంగా అదివారము ఉదయం బొమ్మదాల ప్రభుత్వం డిగ్రీ కాలేజిలో గురువులు మల్కిరెడ్డి రామకృష్ణారెడ్డి, సీనియర్ వెంకటేశ్వరరెడ్డి, జూనియర్ వెంకటేశ్వరరెడ్డి,జోసఫ్ లెక్చరర్లపాల్గొని వారిని అశీర్వదించారు. ఒక్కొక్క తమ గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ముఖ్యంగా వారి జీవితాలో జరిగిన అపురూప ఘట్టాల వారు నెమరు వేసుకున్నారు. నాడు గురువులు నేర్పిన విద్య వల్ల తాము అందరము వివిదల హోదాల్లో పని చేస్తున్నామని చెప్పారు.మీరు పెట్టిన విద్య అనే బిక్షతో నేడు అందరము ఎంతో హాయిగా జీవిస్తున్నామని అలాగే మకు పుట్టిన పిల్లలు కూడా వివిద హోదాల్లో పని చేస్తున్నారని ఇదంతా మీ చల్లని దీవెన వల్లనే జరిగిందని గురువులను కొనియాడారు. అనంతరము వారికి సన్మానము చేశారు ఈకార్యక్రమంలో నాటి మిత్ర బృందముతో పాటు కాలేజి వ్యవస్థపకులు రాదాకృష్ణమూర్తి కుమారుడు సన్నిటి చంద్రశేఖరు, లెక్చరర్లు రామసుబ్బారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన...

**- ప్రజలు ఉచిత కంటి వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి**

**- భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ కదిరికోట రవి కిరణ్**

**గడివేముల, ఏప్రిల్13, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన గడివేములలోని భవిత ప్రాథమిక పాఠశాలలో ఆదివారం నాడు ఆంజనేయస్వామి భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ కదిరికోట రవి కిరణ్ ఆధ్వర్యంలో అగాపే ఐ కేర్ ఆస్పత్రి వైద్యులచే నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కంటి సమస్యలు ఉన్న 40 మందికి అత్యాధునిక వైద్య పరికరాలతో వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో ఆరుగురిని ఆపరేషన్‌కు రెఫర్ చేసినట్లు వైద్యులు తెలిపారు. 12 మందికి కంటి అద్దాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## 5వతరగతి గురుకులం ప్రవేశపరీక్షలకు 12మంది విద్యార్థులు

**ఇంటర్మీడియెట్ ప్రవేశపరీక్షలకు 28మంది విద్యార్థులు గైర్హాజరు**

**పగిడ్యాల, ఏప్రిల్ 13,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల పరీక్షా కేంద్రంలో అదివారం నిర్వహించిన 5వ తరగతిలో చేరేందుకు నిర్వహించిన ప్రవేశపరీక్షకు 180 దరఖాస్తులు చేసుకోగా 168మంది విద్యార్థులు హాజరుకాగా 12మంది గైర్హాజరైనట్లు ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ తెలిపారు. ఆదివారం అమె మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియెట్‌లో చేరేందుకు నిర్వహించిన ప్రవేశపరీక్షకు 218 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకోగా 190 మంది పరీక్షకు హాజరయ్యారనీ, 28 మంది గైర్హాజరైనట్లు ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ తెలిపారు.

# టిడిపితోనే బిసిలకు రాజకీయ ప్రాధాన్యత..!

- బిటినాయుడును సన్మానించిన మండల టిడిపి నేతలు



**పెద్దకడుబూరు,ఏప్రిల్ 13,ప్రభాతవార్త**
తెలుగుదేశం పార్టీతోనే బిసిలకు రాజకీయంగా ఉన్నత పదవులు దక్కుతున్నాయని ఎమ్మెల్సీ బిటి నాయుడుకు సిఎం చంద్రబాబునాయుడు వరుసగా రెండోసారి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి, మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న,ఎస్‌సి సెల్ రాష్ట్ర నాయకులు బొగ్గుల ఏసేపులు అన్నారు. ఆదివారం మంత్రాలయం టిడిపి ఇంచార్జ రాఘవేంద్రరెడ్డితో కలిసి కర్నూలు జరిగిన బిటి నాయుడు సన్మాన కార్యక్రమానికి పెద్దకడుబూరు మండల టిడిపి నాయకులు హాజరయ్యారు. బిటి నాయుడును శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు. వారు మాట్లా డుతూ బలహీన వర్గాలకు చెందిన బోయలకు తెలుగుదేశం పార్టీ రాజకీయ ప్రాధాన్యత ఇచ్చిందని దీంతోనే అటు చట్టసభల్లోను ఇటు పార్టీ పరంగా బిసిలకు ఉన్నత పదవులు దక్కుతాయన్నారు. ఒక మారుమూల గ్రామమైన కోసిగి మండలం జుమ్మలదిన్నె గ్రామానికి చెందిన బిటి నాయుడుకు కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్సీల కోసం తీవ్రమైన పోటీ ఉన్నా చంద్రబాబునాయుడు బిసిల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రెండోసారి ఎమ్మెల్సీగా ఎన్నుకోవడం హర్షించదగ్గ విషయ మని, బిసిలంతా తెదేపాకు రుణపడి ఉండాల న్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలు సత్తా చాటాలన్నారు. పెద్ద కడుబూరు మండల తెదేపా నాయకులు కంపాడు మునెప్ప, మల్లికార్జున, అంజినేయులు,తలారి అంజి, సంజీవయ్య, మురవని చంటి,చిన్నతుంబళం వీరేష్‌గౌడ్, నరసింహులు, నరసప్ప,చంద్ర,మేకడోన రాఘవరెడ్డి,కంపాడు హనుమన్న, టిడిపి నాయకులు,పాల్గొన్నారు.

## మిర్చి రైతులను ఆదుకుంటాం

-ఎన్ఎండి.ఫయాజ్

**నంద్యాల, ఏప్రిల్ 13, ప్రభాతవార్త ప్రతినిధి :**



మిర్చి రైతుల సమస్యలను రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని టిడిపి రాష్ట్ర యువనాయకులు, జిల్లా తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి.ఫయాజ్ తెలియజేశారు. గోస్పాడు మండలంలో రైతులు సాగుచేసిన మిర్చి పంటను ఆదివారం ఎన్ఎండి.ఫయాజ్ పరిశీలించి సమస్యలను తెలుసుకున్నారు. మిర్చి రైతులకు గిట్టుబాటు ధరను అందించే అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతామన్నారు. రైతులను ఆదుకోవడానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు సిద్దంగా ఉంటుందన్నారు. ఏ సమస్య వచ్చిన రైతులకు టిడిపి అండగా ఉంటుందని ఫయాజ్ తెలిపారు.

## 139వ మేడే కు సిద్దం కండి




**పత్తికొండ,ఏప్రిల్ 13,ప్రభాతవార్త:** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాల పండుగను ఏఐటియూసి ప్రజాసంఘాలు, నాయకులు, కార్యకర్తలు, ఎర్రజెండాలతో ఉత్సవాలను ఘనంగా జరుపుకునేందుకు సిద్దం కావాలని ఏఐటియూసి నాయకులు పిలుపు నిచ్చారు. ఆదివారం స్తానిక చదువుల రామయ్య భవన్ నందు ఏఐటియూసీ తాలుకా అధ్యక్షుడు జి. నెట్టెకంఠయ్య అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటియూసి జిల్లా డిప్యూటి కార్యదర్శి ఎస్.కృష్ణయ్య పాల్గొని మాట్లాడుతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలపై మేడేను స్పూర్తిగా తీసుకొని పోరాటాలకు సిద్దం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటియూసి నాయకులు ఎం.రంగన్న,ఎం.రాజప్ప, ఎం.రామచంద్ర, పెరవల్ రంగన్న, ఎం.సుంకమ్మ,కాంతమ్మ, రాజశేఖర్, వీరేష్,రమేష్,ఎస్.రఫి, సంజీవరాయుడు, ఉచ్చురప్ప, గడ్ల రంగస్వామి, తిమ్మన్న, సోమశేఖర్, నాగేంద్ర పాల్గొన్నారు.

## బిర్యాని ఆకుపై బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ రచన..

- చిత్రకళతో అభిమానం చాటుకుంటున్న అశోక్..




**కోసిగి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** దళితుల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్‌పై ఉన్న మమకారాన్ని ఇలా కుంచెతో చాటుకుంటునా ్నడు ప్రముఖ చిత్రకారుడు కదిరికోట అశోక్.. ఎమ్మిగనూరు పట్టణం ఎస్సీ కాలనీకి చెందిన చిత్రకళాకారుడు అశోక్ తన కుంచె నుండి బిర్యాని అకుపై భారత రాజ్యాంగ నిర్మాతడాక్టర్ బిఆర్.అంబేద్కర్ తాను రచిస్తున్న రాజ్యాంగంపై చిత్రకారుడు చిత్ర కళ ద్వారా నిరూపించుకున్నాడు..అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగానికి75 ఏళ్లు నిండిన సందర్భంగా వజ్రోత్సవాల ప్రతిమను, రాజ్యాంగంలో ఆడ, మగకు సమాన హక్కులు, అంటరానితనం నిర్మూలన కోసం చెరువులో నీరుత్రాగించడంతో పాటు మహనీయుడు అంబేద్కర్ విగ్రహానికి భారతీయులు నివాళ్లలర్పించడం వంటి అంశాలతో కూడి చిత్రాలను బిర్యాని ఆకుపైతన కుంచెతో చిత్రకళ ద్వారా నిరూపించడంతో పలువురిని ఈ దృశ్యం ఆకట్టుకుంది..సోమవారం బాబా సాహెబ్ బిఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఎంతో చాకచక్యంగా అంబేద్కర్ రాజ్యాంగ రచన చేస్తున్న చిత్రాలను బిర్యాని ఆకుపై రంగులతో వేయడం జరిగింది..ఎమ్మిగనూరులోనిటీచర్స్ కాలనీకి చెందిన ప్రముఖ చిత్రకారుడు కదిరికోట అశోక్ బిఆర్ అంబేద్కర్‌పై తనకున్న అభిమానాన్ని ఇలా చాటుకున్నాడు.. అంతేకాక గతంలోకూడా ఈ చిత్రకారుడు మహాత్మగాంధీ, జ్యోతిరావ్‌పూలే, బాబూ జగ్జీవన్‌రామ్ మహనీయుల చిత్రాలను చింత పిచ్చుక, అగ్గిపెట్టే, రావి ఆకు,పుచ్చకాయ, ఇతర సూక్ష్మ వస్తువులపై చిత్రికరించి అందరి చేత శబాష్ అనిపించుకున్నారు..ఈ సందర్భంగా ప్రముఖ చిత్రకారులతో పాటు పలువురు నేతలు, దళిత సంఘాల నాయకులు తదితరులు చిత్రకారుడు అశోక్‌ను అభినందించారు..

## గూడూరు ఎ.పి మోడల్ పాఠశాలల్లో 91 శాతం ఉత్తీర్ణత

**గూడూరు,ఏప్రిల్ 13, ప్రభాతవార్త ః**



గూడూరు ఎ.పి మోడల్ పాఠశాలల్లో ఇంటర్ పరీక్షా ఫలితాల్లో 91 శాతం ఉత్తీర్ణతను సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ దిల్సద్ తెలిపారు. మొదటి సంవత్సరం సిఈసీ గ్రూపులో ఎస్.కవిత 385 మార్కులు సాధించిందని, అలాగే బైపీసీ దివ్యశ్రీ 411,ప్రవీల 416 మార్కులు సాధిచారన్నారు. అదే విధంగా సీనియర్ ఇంటర్‌లో ఆసీఫ్ సిఈసిలో 893,బైపీసీలో ఇందుకుమారి 922 మార్కులు సాధించిందన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఇంటర్ పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెరిగిందని సూచించారు. ఇంటర్‌లో విద్యార్థులకు తగు శిక్షణ ఇచ్చి మంచి ఉత్తీర్ణతను సాధించిన అద్యాక బృందాన్ని ఆమె అభినందించారు.

## జలియన్ వాలా బాగ్ దురాగతం స్వాతంత్ర్య అమరవీరులకు ఘన నివాళి

**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 13, ప్రభాతవార్తః** భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో జలియన్ వాలా బాగ్ దురాగతంకు 106 సంవత్సరాల సంరద్భంగా బ్రిటీష్ తూటాలకు బలి అయిన స్వాతంత్ర్య అమరవీరులకు ఆదివారం అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా, ఆళ్లగడ్డ పట్టణ పాలసాగరం సాంఘీక సంక్షేమశాఖ ప్రభుత్వ బాలుర వసతి గృహం అధికారి ఎం ఖాదర్ విద్యార్థులతో కలిసి ఘన నివాళి అర్పించారు. ఈసందర్భంగా అపుస్మా అధ్యక్షుడు టి అమీర్ బాషా మాట్లాడుతూ పంజాబ్‌లోని అమృతసర్‌లోని జలియన్ వాలా బాగ్‌లో నిర్మించిన సా ్వతంత్ర్య అమరవీరుల స్మారక స్థూపం చిత్రపటానికి విద్యార్థులకు చూపించారు. ఈస్థూపాన్ని 1961లో అప్పటి రాష్ట్రపతి బాబు రాజేంద్ర ప్రసాద్, ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూల సమక్షంలో అవిష్కరించడం జరిగిందన్నారు. జలియన్ వాలా బాగ్ దురాగతం స్వాతంత్ర్య ఉద్యమంలో చీకటి రోజు అని భారతీయ గుండెల్లో విషాదం కలిగించిన సంఘటన అని ఆయన తెలిపారు.

## విగ్రహాలకు, ధ్వజసంభానికి ఘనంగా గ్రామోత్సవం



**రుద్రవరం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త**
మండలకేంద్రమైన రుద్రవరం సమీపంలోని అటవీప్రాంతంలో వెలసిన శ్రీదొర్వెంచెంచులక్ష్మీ నరసింహస్వామి ధ్వజ, శిఖర,కలశ నాగప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా ఆదివారం విగ్రహములకు, ధ్వజస్థంభానికి ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఉదయం పూజ, మహాస్నపనం, అవాహిత హోమములు, సాయంత్రం ప్రదోషపూజ, దాన్యాధివాసం, ఆదివాసహోమం, ప్రతిష్ఠహోమం, వేదస్వస్తి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే గ్రామోత్సవంలో భాగంగా రుద్రవరంలోని పలువీధుల్లో కళాకారులతో చెక్కభజన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు విగ్రహాలకు, ధ్వజస్థంభానికి భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సత్తా చాటిన కోసిగి రిజ్వానా..

- రాష్ట్ర స్థాయిలో కోసిగి పేరును తెరపైకి తెచ్చిన విద్యార్థిని..



**కోసిగి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో శనివారం విడుదలైన ఇంటర్మీడియెట్ ఫలితాలలో బైపిసి రెండో సంవత్సరంలో ప్రతిభ చాటి కోసిగి కీర్తి ప్రతిష్టతలను పింజరి రిజ్వానామరోసారి పెంపొందించింది.. కోసిగి గ్రామానికి చెందిన ఉమ్మర్ సాబు వ్యవసాయ పనులు చేసుకునే వాడు. ఈయన కుమార్తె అయిన రిజ్వానా ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరంలో 1000/987 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలోనే ద్వితీయ స్థానంలో నిలిచింది..విజయవాడలోని నస్రాకళాశాలలో చదువుతున్న రిజ్వానా పట్టుదలతో చదివి ఉన్నత స్థాయిలో నిలిచింది..గతంలో కోసిగిలోని ప్రభుత్వ బాలికల ఉన ్నత పాఠశాలలో చదువుతూ పదో తరగతిలో 600లకు 574 మార్కులతో మండల టాపర్‌గా నిలిచిన రిజ్వాన పిదప విజయవాడలోని నస్రా జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియెట్ బైపీసీ గ్రూపులో చేరింది.. రాష్ట్రస్థాయి ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన రిజ్వానాను కోసిగి ఉపాధ్యాయులు,సహ విద్యార్థులు, మండలంలోని పలువురు అభినందించారు..ఈ సందర్భంగా రిజ్వానా తాను గ్రూప్స్‌కు ప్రిపేర్ అయి ఐఎస్ కావాలన్నదేతన లక్ష్యమని, తల్లిదండ్రులు తనపై ఉంచిన నమ్మకాన్ని నెరవేరుస్తానని తెలిపింది..

## ఇంటర్ ఫలితాల్లో వాసవీ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**చాగలమర్రి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :**



మండలకేంద్రమైన చాగలమర్రిలోని వాసవీ జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థులు ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. మండలంలోనే ప్రథమ స్థానాన్ని విద్యార్థులు కైవసం చేసుకున్నారు. మొదటి సంవత్సరం ఎంపిసి విభాగంలో పి.చంద్రకళ 437/470, ఎ.శివాలహరి 418/470, బైపిసి విభాగంలో ఎ.సఫియా 397/440, మహమ ్మద్ 394/440, సిఇసి విభాగంలో కె.సులోచన 465/500, అయేషా 443/500 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపిసి విభాగం నందు జి.తేజేశ్వర్ 950/1000, వైష్ణవి 943/1000, బైపిసి విభాగం నందు ఎ.నాగేశ్వరి 943/1000, సఫియా 937/1000, సిఇసి విభాగం నందు జావిన్ 891/1000 మార్కులతో వెంకటసుబ్బమ్మలు ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. కళాశాల కరస్పాండెంట్ ఆర్ఎస్.రమణగుప్తా, బడిగెంచులరఘురామ్, కళాశాల ప్రిన్సిపాల్ ఓబులేసు, సెక్రటరీ పుల్లారెడ్డి, సాగర్, విశ్రాంత అధ్యాపకులు రామక్రిష్ణ, భగవాన్‌లు విద్యార్థులను అభినందించారు.

## పగిడ్యాల కస్తూర్బాబాలికల విద్యాలయంలో 83శాతం ఉత్తీర్ణత - ప్రిన్సిపాల్ ఉష

**పగిడ్యాల, ఏప్రిల్ 13,ప్రభాతవార్త :**



పగిడ్యాల కస్తూర్బాబాలికల విద్యాలయంలో 2024-25 విద్యాసంవత్సరానికి మార్చినెలలో నిర్వహించిన ఇంటర్మీడియెట్ ఎంపిసి ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 6 మంది విద్యార్థినీలు పరీక్షలకు హజరుకాగా 5 మంది విద్యార్థినీలు ఉత్తీర్ణులు కావడంతో 83శాతం ఉత్తీర్ణత సాధించారనీ ప్రిన్సిపాల్ యం.ఉష తెలిపారు. ఆదివారం అమె మాట్లాడుతూ ఎంపీసి గ్రూపులో లక్ష్మిప్రసన్న 1000 మార్కులకు గాను 790 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిచారు. జూనియర్ ఇంటర్మీడియెట్‌లో ఎంపిసి గ్రూపులో 18మంది విద్యార్థినీలు పరీక్షలకు హాజరు కాగా 7మంది విద్యార్థినీలు ఉత్తీర్ణులు కావడంతో 39శాతం ఉత్తీర్ణత సాధించారనీ, టి.భారతి 470 మార్కులకు గాను 427 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచారనీ ప్రిన్సిపాల్ యం.ఉష తెలిపారు.

## ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోండి

- కస్తూర్బా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ పద్మావతి

**హాలహర్వి, ఏప్రిల్13, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హాలహర్విలో కస్తూర్బా పాఠశాలలో అర్హులైన విద్యార్థినీలు ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని కస్తూర్బా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ పద్మావతి తెలిపారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల వెలువడిన ఇంటర్మీడియెట్ ఫలితాల్లో తమ కళాశాల నుంచి ద్వితీయ సంవత్సరంలో 11 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, ఐదుగురు విద్యార్థినీలు ఉత్తీర్ణులయ్యారన్నారు. అలాగే ప్రథమ సంవత్సరంలో 10 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ముగ్గురు విద్యార్థినీలు ఉత్తీర్ణులయ్యారన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వేడుకలకు తరలిరండి

**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 13, ప్రభాతవార్తః** నేడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఆళ్లగడ్డ నాలుగు రోడ్లలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉదయం 9 గంటలకు ఘనంగా నిర్వహిస్తున్నాం. ఆళ్లగడ్డ తాలూకలోని దళిత ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులు అందరు తరలిరావాలని నంద్యాల జిల్లా దళిత నాయకులు దశిమి ప్రసాద్ కేటి ఓబులేసు తదితరులు పిలుపునిచ్చారు. ఆదివారం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందరికి ఆదర్శం అన్నారు. ఆయన జయంతిని ఆళ్లగడ్డలో ఘనంగా నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనగారిన వర్గాల అభివృద్ధికి అన్నివిధాలుగా ఆయన దోహదపడ్డారని ఆళ్లగడ్డ తాలూకలో దళిత నాయకులతో అందరు జయంతి వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఘనంగా మట్టల ఆదివారం వేడుకలు

- గ్రామ పురవీధులగుండా ర్యాలీ నిర్వహించిన క్రైస్తవ సోదరులు

**దేవనకొండ, ఏప్రిల్13, ప్రభాతవార్త;**



మండలంలోని తెర్నెకల్ గ్రామంలో ఏబీఎం చర్చి వారి ఆధ్వర్యంలో పాస్టర్ రెవరెండ్ కె.సాదోక్‌మోరిస్, సంఘం పెద్దలు ప్రార్థన చేసిన తర్వాత మట్టల ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ర్యాలీని సండే స్కూల్ పిల్లలు, టీచర్స్, వాలంటీర్స్ కలిసి చేపట్టారు. మట్టల ఆదివారం సందర్భంగా వీధుల్లో తిరుగుతూ హోసన్నా అంటూ దేవున్ని స్తుతిస్తూ ఘనంగా మట్టల ఆదివారం వేడుకను జరుపుకున్నారు. ఇందులో సండే స్కూల్ టీచర్స్ జి.సతీష్‌కుమార్, ఎం.షాలేంరాజ్, కె.హోసన్న, అజయ్, గ్రామ సర్పంచ్ మొగతాళ్ అరుణ్‌కుమార్ పాల్గొన్నారు. వలంటీర్లు పద్మ, జెమీమా, సుగుణమ్మ, దీవెనమ్మ, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాగిన గిరికి బండి పోటీలు

-ప్రజల్లో ఉల్లాసాన్ని నింపిన పోటీలు

**ఆలూరు రూరల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :**



ఆలూరు పట్టణంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం బెలగొండ ఆంజనేయస్వామి దేవాలయం వద్ద గిరికి బండి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను తిలకించేందుకు ఆలూరు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లోని ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ పోటీల్లో ఆరుజతల వృషభరాజములు పాల్గొన్నాయి. ఈ పోటీలు ప్రజల్లో ఉల్లాసాన్ని నింపి ఉత్సాహాన్ని కలిగించాయి. నువ్వానేనా అన్నట్లుగా సాగిన పోటీలు ఉత్కంఠతను నింపాయి. పోటీల్లో గెలుపొందిన ఆలూరుకు చెందిన రంగయ్య ఎద్దులకు మొదటిబహుమతి రూ.10,116, చత్రగుడి కొండయ్యకు రెండో బహుమతి రూ.5,116,ఈరన్నకు మూడో బహుమతి రూ.3,116 నిర్వాహకులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు శ్రీనివాసరెడ్డి, కాంట్రాక్టరు బిఎస్ఆర్ రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టల ఆదివారం



**ఆలూరు,ఏప్రిల్ 13,ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఎం.కొట్టాల గ్రామంలో స్తానిక సి.యస్.ఐ. చర్చిలో క్రైస్తవులు ఈస్టర్ పండుగకు ముందు వచ్చే మట్టల ఆదివారం సంధర్భంగా ఈత మట్టలు చేతపట్టి గీతాలు ఆలపిస్తూ చర్చి ప్రదక్షణ చేశారు. ఈ సంధర్భంగా సి.యస్.ఐ.చర్చి ఫాస్టర్ రెవ పుస్తెల కుమార్ మట్టల ఆదివారం యొక్క విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు దేవపుత్ర, ఆర్కే విక్రమ్‌బాబు, ఆశీర్వాదం,ఆనంద్, దాసప్ప, ధర్మన్న, రాజు,యవనస్తులు ఎస్.బెన్నీ, ప్రసాద్,సురేష్‌బాబు, ఇమ్మానియెల్,బాస్కర్, సంఘ కాపరులు సత్యానందం,బాస్కర్, మహిళలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్దలతో మట్టల ఆదివారం



**నందికొట్కూరు,ఏప్రిల్ 13,ప్రభాతవార్త:** మండల పరిధిలోని వడ్డెమాన్ గ్రామంలోని సి.యస్.ఐ.చర్చి నందు మట్టల ఆదివారం భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు గుడ్‌ఫ్రైడే ముందు వచ్చే ఆదివారాన్ని ఫామ్ సండే లేదా మట్టల ఆదివారముగా జరుపుకుంటారని గార్గేయపురం ఫాస్టేట్ చైర్మన్ రెవరెండ్ ఇమ్మానియెల్ బాబు అన్నారు. ఈ సంధర్భంగా ఆయన ప్రసంగిస్తూయ ఆదివారానికి ముందూ వచ్చే యేసుప్రభువు యెరుషలేము లోకి ప్రవేశించిన రోజున యెరుషలేము ప్రజలు దారి పొడుగునా ఖర్జూర మట్టలు, ఈతమట్టలు, బట్టలు పరిచిరి. దావీదు కుమారునికి జయం హోసన్నా..హోసన్నా అని కేకులు వేస్తు యెరుషలేములోకి ప్రవేశించినారని, ఆరోజును పురష్కారించుకొని నేడు క్రైస్తవులు మందిరాలలో ఆరాధన అనంతరం ఈత మట్టలు చేతపట్టుకొని ఆలయం చుట్టు తిరుగుతు దావీదు కుమారునికి జయము హోసన్నా ప్రభు పేరట వచ్చేవాడు స్తుతింపబడును గాక అని నినాదాలు చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి సగినేల యాకోబు, మాజీ సంఘ కాపరి పబ్బతి సంజన్న, సి.యస్.ఐ.సంఘస్తులు పాల్గొన్నారు.

## శాంతి, నిత్య జీవనాన్ని పొందుకోవాలంటే క్రీస్తులోని సుగుణాలు నేర్చుకోవాలి

- రెవరెండ్ ఫాదర్ కోలా విజయరాజు పిలుపు




**ఆదోనిలీగల్, ఏప్రిల్13, ప్రభాతవార్త;** ఈ ప్రపంచం శాశ్వతమైనది కాదని, శాంతితోపాటు నిత్య జీవాన్ని పొందాలంటే క్రీస్తులోని సుగుణాలను నేర్చుకోవలాని ఆదోని మండిగిరి కతోలిక చర్చి (బాలయేసు చర్చి) విచారణ గురువు డీన్ కోలా విజయరాజు అన్నారు. గుడ్ ఫ్రైడే దినాల్లో భాగంగా ఆదివారం మట్టల ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా క్రైస్తవులు మట్టలను చేతపట్టుకుని సెయింట్ జోసేఫ్ హైస్కూల్ మైదానం నుంచి భారీ ర్యాలీగా ప్రధాన రోడ్డుగుండా చర్చి చేరుకున్నారు. అనంతరం దివ్యబలిపూజను సమర్పించి ప్రసంగించారు. క్రీస్తులోని సుగుణాలను ప్రతిఒక్కరూ అనుసరించాలన్నారు. తననుతాను తగ్గించుకోవడం, వినమ్రత, స్వభావం కలిగి ఉండాలన్నారు. పాపము అనేది బంధకం రుగ్మతల నుంచి మనల్ని రక్షించడానికి తన పరిశుద్ధ రక్తంతో కడిగివేయాలన్న ధృఢ సంకల్పంతో దైవ కుమారుడు గాడిదపై ఊరేగింపుగా యెరుసలేము దేవాలయం చేరుకోవడం జరిగిందన్నారు. గాడిద శాంతికి చిహ్నామన్నారు. మనం పవిత్ర వారంలోకి అడుగిడుతున్నామన్నారు. మానవాళి కోసం క్రీస్తు శ్రమలు నెమరువేసుకుంటూ ప్రార్థనలు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది ప్రజలు, కన్యస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

- జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షుడు చింతా సురేష్‌బాబు



**కర్నూలు విద్య, ఏప్రిల్ 13, ప్రభాతవార్తః**
వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కో-ఆర్డినేటర్ చింతా సురేష్‌బాబు అన్నారు. ఆదివారం కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామ ఆటోస్టాండ్ సమీపాన జనసేన పార్టీ కల్లూరు మండల అధ్యక్షులు యాసపోగు బజారి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఉమ్మడి కర్నూలు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు చింతా సురేష్‌బాబు హాజరయి చలివేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన కల్లూరు మండల అధ్యక్షులు బజారి చిన్న టేకూరు గ్రామ సైనికులను అభినందించారు. గత 8 సంవత్సరాలుగా చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్పవిషయమని ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ టి మంజునాథ్, ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, జనసేన నాయకులు పిబివి సుబ్బయ్య, రామచంద్రుడు, లక్ష్మన్న, హుసేన్, షబ్బీర్, రంగస్వామి, శివ, టి రాజు, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరు ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

- వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

**హాలహర్వి, ఏప్రిల్13, ప్రభాతవార్త;**



ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి తోటి ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సబబు కాదని వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, నిట్రవట్టి మాజీ ఎంపీటీసీ తిమ్మప్ప, మండల వైఎస్సార్సీపీ నాయకుడు దిబ్బలింగలు అన్నారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ కర్నూలులో జరిగిన డీడీఆర్సీ సమావేశంలో ఆలూరు ఎమ్మెల్యే ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారన్నారు. అయితే ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి కల్పించుకుని ఐదేళ్లపాటు ఏమి చేశారని, సమస్యలన్నీ ఇప్పుడే గుర్తుకు వస్తాయా అంటూ తోటి ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచి పద్ధతి కాదని వారు హితవు పలికారు. ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ప్రతిపక్ష ఎమ్మెల్యే అయ్యి ఉండి నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్నా ప్రజలకు చేసిందేమీలేదని వారు విమర్శించారు. 2029 ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలను మభ్యపెట్టి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని వారు విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలంప్రాజెక్టు,ఏ ప్రిల్13,ప్రభాతవార్త**
శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)ఆదివారంనాడు శ్రీమతి భువనేశ్వరి మరియు వారి బృందం,హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నర్తన గణపతిం, తాండవ నృత్యకరి,మూషికవాహన,ఓం నమశ్శివాయ,శివాష్టకం, శివాతాండవం,తదితర గీతాలకు,అష్టకాలకు వేద,హర్షిక, అక్షర,అంజన, సహస్ర,హర్షిత, దివిజ,సుప్రియ,తదితరులు నృత్యప్రదర్శన చేసారు.కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు హరికథ,బుర్రకథ,సం ప్రదాయ నృత్యం,వాయిద్య సంగీతం,భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది.

# సామన్యుడు మోయలేని.. భారం..!



## - అమాంతం పెరిగిన వంటగ్యాస్ పెట్రోలు ధరలు

ఆలూరు రూరల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త
ఇప్పటికే భారీగా ఉన్న వంటగ్యాస్, పెట్రోలు ధరలు తాజాగా పెరిగిన ధరలతో సామాన్యులు విలవిలలాడిపోతున్నారు. నిన్నటివరకు రూ.850 ఉన్న వంటగ్యాస్ సిలిండర్ ధరకు అదనంగా రూ.50నుంచి 100వరకు గ్యాస్‌డెలివరీ బాయ్ ప్రజలనుంచి వసూలు చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్‌పై ఒక్కసారిగా రూ.50పెంచడంతో ఈ ధర రూ.1000వరకు చేరింది. అధికంగా గ్యాస్ ఏజెన్సీల యాజమాన్యం రూ.890 (పెరిగినధర) సిలిండర్ విక్రయించగా ఇంటికి చేరేలోపు డెలివరిబాయ్ రూ.950 నుంచి రూ.1000 వసూలు చేయడం తెలిసిన సత్యమే. తెల్లరేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులైన వినియోగదారులకు రూ.500కే వంటగ్యాస్ సిలిండర్ కొందరికి మాత్రమే అమలవుతుంది. మిగిలిన వారు ఎప్పటిలాగే భారం మోయక తప్పడం లేదు. కేంద్రరాష్ట్రప్రభుత్వాలు పెంచిన ధరలతో పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు రూ.1000 సిలిండర్ ధర చెల్లించకతప్పడం లేదు. ఆలూరు మండలంతో పాటు రూరల్ ప్రాంతాల్లో 90శాతం మంది ఇళ్లల్లో వంటగ్యాస్‌ను వినియోగిస్తున్నారు. ఈ ధరలు కూటమి ప్రభుత్వంలో తగ్గుతాయని ఊహించిన ప్రజలకు దిమ్మతిరిగేలా చేసింది. అత్యవసరమైన వినియోగదారులు బ్లాక్‌లో రూ.1500లకు గ్యాస్ సిలిండరుకు చెల్లించుకోవాల్సి వచ్చిందని వాపోతున్నారు. రూరల్ ప్రాంతంలో రూ.950 ఉన్న సిలిండర్‌ను అరికేర, ఉరుకుంద, పెద్దహోత్తూరు, మలగవెల్లి ప్రాంతాల్లో బ్లాక్‌లో రూ.1200 నుంచి 1500దాకా అందిస్తుండటం కొసమెరుపు. అయితే అకౌంట్లలో సబ్సిడీ మొత్తం జమఅవుతుందని కొందరు లబ్ధిదారులు సిలిండర్లు విక్రయించి సొమ్ముచేసుకుంటున్నారని సమాచారం. అయితే ఇటు సబ్సిడీ అమౌంట్ పడక సిలిండరు కొనిన మొత్తం రాక ఇబ్బందులకు గురవుతున్నారని వినికిడి. అయితే సామాన్యప్రజలు వినియోగించే వంటగ్యాస్‌ను తక్కువ ధరకు అందిస్తామని ఎన్నికల హామీ ఇచ్చిన పార్టీలు ఇప్పుడు ధరలు పెంచడం ఏమిటని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే నిత్యావసర ధరలతో సతమతమవుతున్న సామాన్యులు ఈ ధరలు మరింత భారంగా మారాయి. సామాన్యుడి నుంచి ధనవంతుడి వరకు వాహనాల వినియోగం పెరిగింది. పేద, కూలీ పనులు చేసుకున్న వారు కూడ ద్విచక్రవాహనాలు వాడుతున్నారు. పట్టణాల నుంచి పల్లెలవరకు, నగరాల్లో నిన్నటి వరకు రూ.109 పెట్రోలు లీటరు ధర ఇక రూ.2 పెరగడంతో 110కిపైగా చేరింది. డీజిల్ ధర రూ.99 అంటే వందకు చేరింది. ఈ భారంతో వాహనాలు వినియోగించాలంటే భయపడే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ అంచనా ధరల పెరుగుదల భారం బస్‌చార్జీలపై చూపితే పేదల పరిస్థితి పెన్నం నుంచి పొయ్యిలోపడినట్లు అవుతుందని చర్చ జరుగుతుంది.

**ఇబ్బందిగా మారింది:**

**హనుమేష్ పెద్దహోత్తూరు:**
పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరలు పెంచడంతో సామాన్యప్రజలకు ఇబ్బందిగా మారింది. వంటగ్యాస్ సబ్సిడీ ఇస్తామన్న ప్రభుత్వం ఇకసారి కూడ ఇవ్వలేదు.

**ఉచితగ్యాస్ అందలేదు:**

**మహాలక్ష్మి, అగ్రహారం:**
కూటమిప్రభుత్వం సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్న మాటే కాని నేటివరకు ఉచితగ్యాస్ అందలేదు. రెండు సార్లు బుక్ చేసుకున్న సిలిండర్లకు గ్యాస్ ఏజెన్సీ వారు మొత్తం తీసుకున్నారు. సబ్సిడీ మొత్తం ఖాతాలో జమ అవుతుందని చెప్పినా రాలేదు. రెండుసార్లు గ్యాస్ బుక్ చేసుకున్నా సబ్సిడీ క్రింద రాలేదు.

అర్హులందరికీ ఉచిత సిలిండర్లు ఇవ్వాలి:పండ్ల వీరమ్మ, అరికేర:కూటమిప్రభుత్వాన్ని నమ్మి ఓటువేశాం. సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు చెప్పారే తప్ప నేటివరకు ఉచిత సిలిండర్ అందలేదు. అర్హులందరికీ ఉచిత సిలిండర్లు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

# రంగనాథ స్వామి.. ఏమిటీ దోపిడీ..!

## : సన్నని సైజ్ కొబ్బెరకాయలు భక్తులకు అంటగడుతున్న కాంట్రాక్టర్

జూపాడుబంగ్లా, ఏప్రిల్ 13, ప్రభాతవార్త
రంగనాథ స్వామి నిన్ను కొలవని వారికి నీవంటే భయం..నిన్ను కొలిచే వారికి నీవంటే భక్తి..నీ భక్తులను మోసం చేసే వారికి నీ సన్నిధి ఓ వ్యాపార కేంద్రం. ఇక్కడ రావాల్సింది అధికారులకు వస్తోంది. కావాల్సిన దానికి మించి కాంట్రాక్టర్‌కు మిగులుతోంది. దేవుని సాక్షి అక్రమ సంపాదన పర్వం దర్జాగా సాగిపోతుంది. ఏటా దోపిడి విలువ లక్షల్లో ఉంటుంది. ఈ సొమ్ము భక్తుల నుంచి దోచుకుంటున్నదే. ప్రముఖ పుణ్య క్షేత్రంలో అధికారులు, కాంట్రాక్టర్లు ఏటా చేస్తున్న దగా ఇదీ. దోపిడీ లీలలు కన్నామంటే కళ్లు తిరగాల్సిందే. ఇదిగో దోపిడీ భాగోతం. తర్తూరు శ్రీరంగనాథస్వామి జాతర సందర్భంగా దేవాలయ చైర్మన్ మందడి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఏప్రిల్ 1 వతేదిన టెంకాయలు,లడ్డు, కొబ్బెర వేలం పాటలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ వేలం పాటలో నందికొట్కూరు పట్టణానికి చెందిన రాజేష్ టెంకాయల వేలం పాట పాడి రూ.5,90,000 దక్కించుకున్నారు. టెంకాయల వేలం పాటలు పాడే సమయంలోనే మీడియం సైజ్ టెంకాయ ఒకటి 30 రూపాయల చొపున విక్రయించాలని షరత్తులు విధించారు. అయితే కాంట్రాక్టర్ జాతర ప్రారంభమైన తర్వాత మీడియం సైజ్ టెంకాయలకు బదులు సన్నని కొబ్బెర కాయలు తెచ్చి విక్రయించడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా కుళ్లిపోయిన కాయలు అమ్మిసొమ్ము చేసుకుంటున్నారు. కుళ్లిన టెంకాయలు అంటగట్టిన కాంట్రాక్టర్‌తో భక్తులు వాగ్వివాదానికి దిగుతున్నారు. టెంకాయలు బయటి నుండి తెచ్చుకునేందుకు అనుమతి లేకపోవడంతో భక్తులు విధిలేని పరిస్థితుల్లో అక్కడే కొనుగోలు చేయాల్సి వస్తుంది. కాంట్రాక్టర్ స్వార్థంతో సైజ్ తక్కువ, కుళ్లిన కాయలు విక్రయిస్తున్న పట్టించుకునే నాధుడే లేడు. కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా భక్తులకు కుళ్లిపోయిన, తక్కువ సైజ్ కొబ్బెరకాయలు అంటగడుతున్న దేవస్థానం అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి మీడియం సైజ్ కాయలను విక్రయించే విధంగా చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.



# డ్రోన్ కెమెరాలతో నిరంతర నిఘా..!

**- నంద్యాల తాలుకా పోలీస్‌స్టేషన్ ఫరిధిలో డ్రోన్ నిఘా ద్వారా కేసు నమోదు**

**నంద్యాల, ఏప్రిల్ 13, ప్రభాతవార్త ప్రతినిధి**
నంద్యాల జిల్లా ఎస్‌పి అదిరాజ్‌రాణాసింగ్ ఆదేశాలమేరకు నంద్యాల జిల్లాలో వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో క్రైమ్‌ప్రోన్ ఏరియాలపై నిరంతర నిఘా ఏర్పాటుచేసి నేరాలకు పోలీసులు అడ్డుకట్ట వేస్తున్నారు. గంజాయి వినియోగం,పేకాట శిబిరాలు, నాటుసారా తయారీ, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి న్యూసెన్స్ సృష్టించిన వారిపై, ఈవ్‌టీజింగ్, చైన్‌స్నాచింగ్, తదితర చట్టవ్యతిరేక కార్యకలాపాలు అరికట్టేందుకు ప్రత్యేక చర్యలను డ్రోన్ ద్వారా చేపడుతున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపై కేసులు నమోదు చేయడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు చేపడతామని జిల్లా ఎస్‌పి అదిరాజ్‌రాణాసింగ్ హెచ్చరించారు.

# ఏప్రిల్14న నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు

**- జిల్లా ఎస్‌పి అదిరాజ్‌రాణాసింగ్**



**నంద్యాల, ఏప్రిల్ 13, ప్రభాతవార్త ప్రతినిధి**
ఏప్రిల్14న సోమవారం భారతరాజ్యాంగ పితామహుడు డా.బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వసెలవు దినం కావడంతో ప్రజా ఫిర్యాదుల పరిషా ్కర వేదిక(పిజిఆర్‌ఎస్)ను రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్‌పి అదిరాజ్‌రాణాసింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు సుదూర ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలతో జిల్లా ఎస్‌పి ప్రజా ఫిర్యాదుల పరిషా ్కర వేదికకు రావద్దని తెలిపారు. జిల్లా ప్రజలు(ఫిర్యాదుదారులు) ఈ విషయాన్ని గుర్తించాలని ఎస్‌పి సూచించారు.

# నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం రద్దు




**కర్నూలు విద్య, ఏప్రిల్ 13, ప్రభాతవార్తః**
నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రతి సోమవారం జరగనున్న ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం డా.బిఆర్ అంబేద్కర్ జయంతి సెలవు కారణంగా ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని రద్దుచేస్తున్నట్లు నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే సోమవారం నుండి కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని నగర ప్రజలు గమనించాలని కమిషనర్ పేర్కొన్నారు.

# 13వ వార్డు పర్యటించి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే



**నందికొట్కూరు,ఏప్రిల్ 13,ప్రభాతవార్త:**
పట్టణంలోని 13వ వార్డులో నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ఆదివారం విస్తృతంగా పర్యటించి ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలువురు సి.సి.రోడ్లు, కాలువలు కావాలని కోరారు. వేసవి కాలం కావడం వలన ప్రజలకు నీటి సమస్య లేకుండా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. బోర్ల మరమ్మత్తులు ఉంటే వెంటనే చేయించాలని తెలిపారు. అలాగే ప్రజలు కూడా తమ చుట్టుప్రక్కల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అప్పుడే కాలనీలు బాగుంటాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి, కౌన్సిలర్లు శాంతకుమారి, బాస్కర్‌రెడ్డి, మొల్ల జాకీర్‌హుస్సేన్, టిడిపి నాయకులు ప్రాతకోట రమేష్, లాయర్ జాకీర్‌హుస్సేన్, జమీల్, శ్రీకాంత్‌గౌడ్, మల్లికార్జునరెడ్డి, భరత్,యేసేపు తదితరులు పాల్గొన్నారు.

# ఈతకు వెళ్లి మృత్యువు ఒడిలోకి..!

## - ఎల్‌ఎల్‌సీ కాలువలో పడి యువకుడు మృతి



**హాలహర్వి, ఏప్రిల్13, ప్రభాతవార్త;**
ఈతకు వెళ్లిన ఓ యువకుడు మృత్యువు ఒడిలోకి చేరుకున్న ఘటన మండలంలోని గూళ్యం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గూళ్యం గ్రామానికి చెందిన శివప్ప(18) అనే యువకుడు పొలం పనులు ముగించుకుని తోటి స్నేహితులతో కలిసి ఎల్‌ఎల్‌సీ కాలువకు ఈతకు వెళ్లాడు. తోటి స్నేహితులు కాలువలో ఈత కొడుతూ స్నానం చేస్తున్నారు. అయితే శివప్ప కాలువ మెట్ల వద్ద తక్కువ నీటిలో ఈత కొడుతూ స్నానం చేస్తున్నాడు. శివప్పకు ఈత రాదు. అయితే శివప్ప తోటి స్నేహితులు కాలువలో ఈత కొడుతుండడం చూసి తాను కూడా ఈత నేర్చుకోవాలని మెల్లగా ఈదుకుంటూ కాలువలోకి వెళ్లాడు. ఎక్కువ నీటిలో వెళ్లే సరికి శివప్పకు ఈత కొట్టడం చేత కాలేదు. నీటిలో మునిగి గల్లంతయ్యాడు. ఇది గమనించిన తోటి స్నేహితులు శివప్ప కాలువలో గల్లంతయ్యాడని కేకలు వేశారు. చుట్టుపక్కల పొలంలో పనిచేస్తున్న వారు పరుగు పరుగున వచ్చి శివప్ప కోసం కాలువలో గాలించారు. నీటిలో గల్లంతైన శివప్ప శవమై తేలాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు మారెప్ప, గంగమ్మలు కన్నీరుమున్నీరుగా విలపించారు.

# నమ్మకానికి అమ్మవంటిది స్టేట్ బ్యాంక్ఆఫ్ ఇండియా

**- శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు**



**మంత్రాలయం,ఏప్రిల్ 13,ప్రభాతవార్త:**
ఖాతాదారులకు,వ్యాపారస్తులకు,రైతులకు నమ్మకానికి అమ్మవంటిది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అని శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు అన్నారు. ఆదివారం స్టేట్ బ్యాంక్ఆఫ్ ఇండియా మంత్రాలయం శాఖ కార్యాలయాన్ని ఆధ్యాత్మికశోభ సంతరించుకునే విధంగా తయారు చేయడంతో శాఖ కార్యాలయం ప్రారంభానికి ముఖ్య అతిథిగా పీఠాధిపతి హాజరయ్యారు.ముందుగా పీఠాధిపతికిబ్యాంకు అధికారులు మంగళ వాయిద్యాలు,మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.ఈ సందర్భ:గా పీఠాధిపతి మాట్లాడుతూ మంత్రాలయం శ్రీమఠం అన్నిరకాల లావాదేవీలు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా శాఖలోనే చేస్తున్నట్లు తెలిపారు.ఒక్క మంత్రాలయమే కాకుండా కర్ణాటక,మహారాష్ట్ర,తెలంగాణ,తమిళనాడు తదితర దేశ ంలోని శ్రీమఠం శాఖల లావాదేవీలు అన్నీ ఎస్‌బిఐలోనేచేస్తున్నామన్నారు.పూర్వపు పీఠాధిపతుల ఆధ్వర్యంలో మంత్రాలయంలో మొట్టమొదటి సారిగా ఎస్‌బిఐ శాఖను మంత్రాలయంలో స్థాపించినట్లు పేర్కొన్నారు.మంత్రాలయం శాఖ కార్యాలయాన్ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దడం చాలా సంతోషమన్నారు.ఎస్‌బిఐ శాఖ దినదినాభివృద్ధి చెందాలని ఆకాక్షించారు,ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ ఛైర్మెన్ చల్లా శ్రీనివాసులు,చీఫ్ జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్,డిజిఎం దినేష్ గులాటి,రీజనల్ మేనేజర్ తేజోమూర్తుల శ్రీనివాస్,అసిస్టెంట్ మేనేజర్ రామచంద్రనాయక్,మేనేజర్ ఉప్పల రాజశేఖర్,ఫీల్డ్ ఆఫీసర్ రామచంద్రనాయక్,శ్రీమఠం ఏఓ మాధవశెట్టి, మేనేజర్‌లు వెంకటేష్‌జోషి,సురేష్ కోణాపూర్,సిఐ పుల్లెం రామాంజులు,ఎస్ఐ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భూమన అసత్య ప్రచారాలు మానుకోవాలి

**- టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి**

**మంత్రాలయం,ఏప్రిల్ 13,ప్రభాతవార్త:**
ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై వైసిపి నాయకులు భూమన కరుణాకర్‌రెడ్డి చేస్తున్న అసత్య ప్రచారాలు మానుకోవాలని మంత్రాలయం టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి అన్నారు.ఆదివారం మాధవరంలోని పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో గోవుల మరణాలపై మత విద్వేశాలు రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం చాలా దారుణమన్నారు.టిడిపి పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు వైసిపి నాయకులు అనేక రకాల కుట్రలు చేస్తున్నారన్నారు. గోశాలలో 100 ఆవులు మృతి చెందాయంటూ చెప్పడం పూర్తిగా అవాస్తవమన్నారు. కరుణాకర్‌రెడ్డి చూపిన మృతిచెందిన ఆవుల ఫోటోలు ఇక్కడివికాదన్నారు. దేవస్థానంలో ఆవుల సంరక్షణకు సుమారు 260మంది ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు.భూమన టిటిడి ఛైర్మెన్‌గా పనిచేసిన సమయంలో ప్లాస్మాటివి,తాళిబొట్లు,టికెట్లు అమ్ముకోవడం,డాలర్లమాయం తదితర కుంభకోణాలకు పాల్పడలేదా అంటూ ప్రశ్నించారు.టిటిడి ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా వ్యవహరించిన కరుణాకర్‌రెడ్డిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రమాకాంత్‌రెడ్డి,చూడి ఉలిగయ్య, పల్లెపాడు రామిరెడ్డి, అడివప్పగౌడు, బసలదొడ్డి ఈరన్న తదితరులు పాల్గొన్నారు.



# సభ్యత్వ కార్డులు పంపిణీ చేసిన రాఘవేంద్రరెడ్డి



**మంత్రాలయం,ఏప్రిల్ 13,ప్రభాతవార్త:**
మంత్రాలయం నియోజకవర్గానికి మంజూరైన టిడిపి పార్టీ సభ్యత్వ కార్డులను టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి ఆదివారం పంపిణీ చేశారు.మాధవరంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ ఈ సభ్యత్వ నమోదు కార్డులతో పార్టీ నాయకులు,కార్యకర్తలకు రూ.5 లక్షలు ప్రమదబీమా వర్తిస్తుందన్నారు.గతంలో ఏ రాజకీయ పార్టీకూడా ఇలాంటి కార్యక్రమం నిర్వహించలేదన్నారు.కావున టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తప్పకుండా సభ్యత్వ నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చావడి వెంకటేష్,మాజీ జడ్‌పిటిసి లక్ష్మయ్య,సాగునీటి సంఘం ఛైర్మెన్ చంద్ర,పవన్,వేమిరెడ్డి,శివరాముడు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం వద్ద

**: దీపాలు వెలిగించిన బిజెపి అభిరుచి మధు**

**నంద్యాల, ఏప్రిల్ 13, ప్రభాతవార్త ప్రతినిధి**



రాష్ట్ర భారతీయ జనతాపార్టీ ఆదేశాల మేరకు ఆదివారం నంద్యాలలోని భారత రాజ్యాంగ పితామహుడు డా.బిఆర్. అంబేద్కర్ విగ్రహంనకు స ్వచ్ఛత కార్యక్రమాన్ని చేపట్టి జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచిమధు దీపాలు వెలిగించారు.

# ప్రతిభ గల క్రీడాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం

**: ఆత్మకూరు డి.ఎస్.పి రామాంజి నాయక్**

**: క్రీడాకారులను ప్రోత్సహించడానికి దాతలు ముందుకు రావలి ఆత్మకూరు అర్బన్ సీఐ రాము**




**ఆత్మకూరు ఏప్రిల్ 13 ప్రభాతవార్త**
ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్ హై స్కూల్ గ్రౌండ్ నందు ఎన్టీఆర్ కెవికె స్టేడియంలో ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రీమియర్ లీగ్ (తిశిలి) ఏ పీ ఎల్ క్రికెట్ టోర్నమెంట్ లోగో ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడారంగంలో అనేక మార్పులు రానున్నాయని భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రతిభగల క్రీడాకారులకు అనేక అవకాశాలు వస్తాయని తెలిపారు. అలాగే అనేక సంవత్సరాలుగా క్రీడాకారుల కోసం అన్ని రకాల పోటీలు నిర్వహిస్తున్న ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ బృందానికి అభినందనలు తెలిపారు. ఈనెల 26వ తేదీన ప్రారంభమయ్యే ఆత్మకూరు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతం కావాలని అలాగే తమ సహకారం కూడా ఉంటుందని ఆయన తెలిపారు. ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా మాట్లాడుతూ స్టేడియం నిర్వహణకు ఎమ్మెల్యే సహకారం సంపూర్ణంగా ఉందని త్వరలో జరిగే వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ అర్బన్ సీఐ రాము , ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా, కె వి కె స్టేడియం ఇంఛార్జి జునైద్ బాషా,ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ సలహాదారులు మోమిన్.మునీర్ బాషా, ఆత్మకూర్ ఖోఖో అసోసియేషన్ అధ్యక్షులు మహెబూబ్, నాయబ్.సయ్యద్‌అసదుల్లా,టైగర్ బాబు,ఖాజా హుస్సేన్,పది జట్ల కెప్టెన్లు,మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి ఫరూక్

**నంద్యాల, ఏప్రిల్ 13, ప్రభాతవార్త ప్రతినిధి**



నంద్యాల మండలంలోని పెద్దకొట్టాల గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ పగిడేలజయపాపిరెడ్డి ఆదివారం మృతిచెందారు. సమాచారమందిన వెంటనే రాష్ట్రమంత్రి ఎన్ఎండి.ఫరూక్ గ్రామానికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని వేడుకున్నారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# నందివర్గం హైస్కూల్ పూర్వ విద్యార్థుల.. సమ్మేళనం

## -23 సంవత్సరాల తరువాత విద్యార్థి దశ మధురస్మృతులను గుర్తుచేసుకున్న పూర్వ విద్యార్థులు






**బనగానపల్లె, ఏప్రిల్ 13, ప్రభాతవార్తః**
మండల పరిదిలోని నందివర్గం హైస్కూల్‌కు చెందిన 1997-2002 పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం జరిగింది. 23 సంవత ్సరాల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు విద్యార్థి దశలో వారికి మధురస్మృతులుగా నిలిచిన పలు అంశాలను గుర్తుచేసుకున్నారు. పూర్వ విద్యార్థులు ఉన్న సమయంలో ఉన్న విద్యను అందించిన ప్రధానో పాధ్యాయులు పక్కీర్‌రెడ్డి, ఎస్వీ కృష్ణారెడ్డి, కుమారబాబు, భాస్కర్‌రెడ్డి, రామశర్మ, రామిరెడ్డి, పద్మావతి, సురేష్‌బాబు, వెంకటసుబ్బయ్యలతో పాటు దాదాపు 18 మంది పూర్వ ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు దశ్‌శాలువలు, పూలమాలలతో సత్కరించారు. తాము అందించిన విద్యతో పూర్వ విద్యార్థులు చేరుకున్న ఉన్నత శిఖరాలను ప్రశంసిస్తు వారు పూర్వ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. పూర్వ విద్యార్థులు వారి గురువులకు పాదాబివందనం చేస్తు నేటి తరం విద్యార్థులకు మార్గదర్శులుగా నిలిచారు. 23 సంవత ్సరాల క్రితం తాము అందించిన విద్యతో ఉన్నతస్థానాలకు చేరుకున్న విద్యార్థులు గుర్తుపెట్టుకొని తరించడం పట్ల పూర్వ ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేసింది. అనంతరం పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధి కోసం రూ.1.50 లక్షలను అందజేశారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈసమ్మేళనంలో పూర్వ విద్యార్థులు సుదర్శన్, కళ్యాణి, గాయత్రి, లక్ష్మి, మహేంద్ర, మోహన్‌రావు, సుబ్బకృష్ణ, వీరాంజనే యరెడ్డి, విశ్వనాథ్, నాగేంద్ర, అల్తాఫ్, నరేష్, షరీఫ్, రామసుబ్బయ్యలతో పాటు దాదాపు 80 మంది కలుసుకున్నారు.